Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | సంపుటి :2 | సంచిక: 23 | హైదరాబాద్ | 15 మంగళవారం, అక్టోబర్ 2024 | పేజీలు: 8 | రూ.3/-

## ఉక్కు పిడికిలితో
# సమాధానం చెప్తాం
### మంత్రి కొండా సురేఖ వార్నింగ్!

**హైదరాబాద్,అక్టోబర్14 తెలంగాణ వీణ:**



మంత్రి కొండా సురేఖ వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. తాజాగా వరంగల్ జిల్లా గీసుకొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు వెళ్లి సిఐ కుర్చీలో కూర్చున్న ఘటనతో పాటు, తన అనుచరులను విడిపించుకోవాలని హుకుం చెలాయించిన సురేఖకు పరాభవం ఎదురైందని వరంగల్ జిల్లాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ఈ క్రమంలో తాజా పరిణామాలపై మంత్రి కొండా సురేఖ స్పందించారు.కాంగ్రెస్ కార్యకర్తలు కొండ అనుచరులను అణచివేయాలని చూస్తే ఊరుకోబోమని ఉక్కు పిడికిలితో సమాధానం చెబుతామని రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఒక ప్రకటనలో హెచ్చరించారు. నిన్న రాత్రి గీసుకొండ పోలీస్ స్టేషన్ కు తన రాకను ఉద్దేశించి కొందరు వ్యక్తులు చేస్తున్న దుష్ప్రచారాన్ని కొండా సురేఖ ఖండించారు. గీసుకొండ పోలీస్ స్టేషన్లో ఏదో జరిగిందని తప్పుగా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.

వివరాలు 2లో

## ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం
# దుర్మార్గం
### భారీగా పెరిగిన ఆర్టీసీ టికెట్ ధరలపై హరీష్ రావు సీరియస్

**హైదరాబాద్,అక్టోబర్14 తెలంగాణ వీణ:**



తెలంగాణ రాష్ట్రంలో భారీగా ఆర్టీసీ టికెట్ ధరలు పెరిగాయి. దీనిపై హరీష్ రావు సీరియస్ అయ్యారు. ఆర్టీసి టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్ళకు వెళ్లిన ప్రయాణికుల నుండి ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గం అంటూ ఆగ్రహించారు మాజీ మంత్రి హరీష్ రావు. టికెట్ ధర రూ. 140తో జేబీఎస్ నుండి సిద్దిపేటకు వెళ్లిన ప్రయాణికుడు తిరుగు ప్రయాణంలో టికెట్ ధర రూ.200 చెల్లించాల్సిన పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. హన్మకొండ నుండి హైదరాబాద్ సూపర్ లగ్జరీ బస్సు ప్రయాణం సాధారణ రోజుల్లో రూ. 300 ఉంటే, పండుగ వేళ ప్రభుత్వం పెంచిన చార్జీ రూ.420 అని మండిపడ్డారు. బస్సుల సంఖ్య పెంచకుండా, టికెట్ ఛార్జీలు పెంచి తెలంగాణ ప్రజలకు పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమే నా ప్రజా పాలన ముఖ్యమంత్రి గారు..? అంటూ ఆగ్రహించారు మాజీ మంత్రి హరీష్ రావు. హన్మకొండ నుండి హైదరాబాద్ సూపర్ లగ్జరీ బస్సు ప్రయాణం సాధారణ రోజుల్లో రూ. 300 ఉంటే, పండుగ వేళ ప్రభుత్వం పెంచిన చార్జీ రూ.420 అని మండిపడ్డారు.

## ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు
# అవకాశాలు తక్కువ
### సాధారణస్థాయి వారితో పోటీ పడలేక పోతున్నారు
#### వికలాంగుల కోసం జాబ్ పోర్టల్ ప్రారంభించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్,అక్టోబర్14 తెలంగాణ వీణ:**




ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు అవకాశాలు తక్కువగా ఉన్నాయని.. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఇతర వర్గాల వారిలా ఫైట్ చేయాలంటే ఎన్నో అవరోధాలు ఎదురవుతున్నాయని, శారీరకంగా వచ్చే లోపం మన చేతిలో లేదని అన్నారు.

వివరాలు 2లో



## డోనాల్డ్ ట్రంప్‌పై మరోమారు
# హత్యాయత్నం
### రెండు గన్‌లతో సంచరించిన వ్యక్తి అరెస్ట్

**న్యూయార్క్,అక్టోబరు 14 తెలంగాణ వీణ:**

అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ పై మరోసారి హత్యాయత్నానికి ప్రయత్నించడం తీవ్ర కలకలం రేపింది. ఇటీవల కాలిఫోర్నియాలోని కోచెల్లాలో నిర్వహించిన ట్రంప్ ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో ఓ వ్యక్తి రెండు గన్‌లతో సంచరిస్తున్నట్లుగా తమకు సమాచారం అందిందని సీక్రెట్ సర్వీసెస్ పేర్కొన్నాయి. నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని, అతడిని లాస్‌వెగాస్‌కు చెందిన వేం మిల్లర్(49)గా గుర్తించామని పోలీసులు పోలీసులు పేర్కొన్నారు.

వివరాలు 2లో

# ప్రధాని మోడీతో అతిషి భేటీ
### సిఎంగా బాధ్యతలు చేపట్టాక కలిసినట్లు వెల్లడి

**న్యూఢిల్లీ,అక్టోబర్14 తెలంగాణ వీణ:**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషిసోమవారంనాడు కలుసుకున్నారు. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఆమె ప్రధానిని కలుసుకున్నారు.

వివరాలు 2లో

## వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ ఏర్పాటుపై
# కెటిఆర్ ఆగ్రహం



- మూసీ ఉనికినే దెబ్బతీసేలా రాడార్ సెంటర్
- తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు
- ఇక మూసీ సుందరీకరణలో అర్థం లేదు

**హైదరాబాద్,అక్టోబర్14 తెలంగాణ వీణ:**

వికారాబాద్ జిల్లా దామగుండంలో వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు చేయడంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో దీనిని రాకుండా చూశామని అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో నేవీకి సంబంధించిన వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ నిర్మాణం ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఓ వైపు మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్ పేరుతో లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెబుతూనే మరోవైపు మూసీ నదిని పూర్తిగా ప్రమాదంలో పడేసే రాడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపడమేమిటని కేటీఆర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇదెక్కడి ద్వంద్వ వైఖరంటూ రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఏం ప్రయోజనాలు ఆశించి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15వ తేదీన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తుండటాన్ని బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. రామగుండంలో రాడార్ ఏర్పాటు కారణంగా పర్యావరణానికి తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని కేటీఆర్ చెప్పారు. దాదాపు 2900 ఎకరాల అటవీ భూభాగంతో పాటు 12 లక్షల చెట్లను నరికివేసి ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టనున్నారన్నారు. జనవాసాలే లేని చోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని ఎందుకు తెలంగాణలో నిర్మిస్తున్నారో చెప్పాలన్నారు. మాట్లాడితే మూసీ పరిరక్షణ అని చెబుతున్న ముఖ్యమంత్రి మూసీనే ప్రమాదంలో పెట్టే ఈ ప్రాజెక్ట్‌కు ఎందుకు అంగీకారం తెలిపారో చెప్పాలన్నారు.

వివరాలు 2లో

## బిఆర్ఎస్ బాటలోనే
# కాంగ్రెస్ పాలన
### తక్కువ కాలంలోనే అప్రతిష్ట మూటకట్టుకున్న రేవంత్



2 లో

# హెజ్బొల్లా భీకర దాడి...
### ఇజ్రాయెల్ ఆర్మీ చీఫ్ దుర్మరణం?

**లెబనాన్,అక్టోబర్14తెలంగాణ వీణ:**



ఏడాదిగా సాగుతున్న హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంలో కీలక మలుపు. ఇటీవలి కాలంలో హమాస్ ను వదిలేసి లెబనాన్ ఉగ్ర సంస్థ హెజ్బొల్లాను టార్గెట్ చేసిన ఇజ్రాయెల్ కు భారీ షాక్.. ఎవరూ ఊహించని విధంగా.. కనీసం కలలో కూడా తలచుకోని రీతిగా ఇజ్రాయెల్ కు ఎదురుదెబ్బ తగిలింది. అది కూడా ఏకంగా ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) చీఫ్ మృతి చెందినట్లు ప్రచారం జరుగుతోంది. అదే నిజమైతే గనుక తీవ్ర పరిణామాలే ఉంటాయి. అమెరికా నుంచి శ్రీలంక వరకు ప్రపంచంలో ఎన్నో దేశాలకు సైన్యాలు ఉండొచ్చు. కానీ, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐపీఎఫ్) మాత్రం అత్యంత మేటి అని చెప్పక తప్పదు. చాలా చిన్న దేశానికి చెందినదే అయినా..ఐడీఎఫ్ చూపే తెగువ మామూలు స్థాయిలో ఉండదు. అయితే, తాజాగా ఐడీఎఫ్ చీఫ్ నే హతమార్చింది హెజ్బొల్లా అని అంటున్నారు. ఆ దేశంలోని బిన్యమిన ప్రాంతంలో ఉన్న సైనిక స్థావరమే లక్ష్యంగా హెజ్‌బొల్లా మానవ రహిత విమానాలు చేసిన దాడిలో నలుగురు ఇజ్రాయెల్ సైనికులు చనిపోయారని, దాదాపు 67 మంది గాయపడినట్లు తెలుస్తోంది. అయితే, ఐడీఫ్ అధిపతి, లెఫ్టినెంట్ జనరల్ హెర్జిహాలేవి కూడా మృతుల్లో ఉన్నట్లు ప్రచారం మొదలైంది. అమెరికా కామెంటేటర్ జాక్సన్ హింక్లె సైతం దీనిని ప్రస్తావించడంతో గగ్గోలు రేగింది. ధ్రువీకరించిన (వెరిఫైడ్) ఎక్స్ ఖాతాల్లోనూ ఇదే ప్రచారమైంది. అయితే, కొద్దిసేపటి తర్వాత ఈ ప్రచారం తప్పంటూ జెరూసలెం పోస్టు కథనం ప్రచురించింది.హెజ్బొల్లా మానవ రహిత విమానాలు/డ్రోన్లు చేసిన దాడి ఇప్పటివరకు ఇజ్రాయెల్ పై జరిగిన అతిపెద్ద దాడుల్లో ఒకటిగా పేర్కొంటున్నారు. ఈ ప్రదేశం ఐడీఎఫ్ గోలాన్ బ్రిగేడ్ ట్రైనిస్ సెంటర్ లోని మెస్

Title Code : 12280
Email : telanganaveenaofficial@gmail.com
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

### రాజకీయ సంస్కరణలతోనే

## సురాజ్యం సాధ్యం !

కోట్లాదిమందిని పేదరికం నుంచి విముక్తం చేసామని ప్రధాని మోడీ గత దశాబ్ద కాలంగా పదేపదే ప్రకటి స్తున్నారు. దేశం ఆర్థిక అభివృద్ధిలో దూసుకుని పోతోందని అంటున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు వేరుగా ఉన్నాయి. వీటిని పట్టించుకోవడం లేదు. అంతెందుకు అంత్యోదయ అన్నయోజన కింద సరఫరా చేసే ఉచిత బియ్యం పథకాన్ని వచ్చే డిసెంబర్ వరకు పొడిగించారు. అంటే పేదరికం ఉన్నట్లా లేనట్లా అన్నది గమనించాలి. ధరలు దాడులు చేస్తుంటే.. మధ్యతరగతి వారు కూడా పేదలుగా మారుతున్నారు. ఉప్పులు పప్పులు, బియ్యం ధరలు పెరుగుతున్నా కేంద్ర రాష్ట్రాలు వీటి గురించి పట్టించుకోవడం లేదు. ధరలను అదుపు చేసే ప్రయత్నాలు చేయడం లేదు. ధాన్యం రాశులు కుప్పలుతెప్పలుగా మూలుగుతున్నా బియ్యం ధరలు అదుపు కావడం లేదు. కూరగయాల ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయి. పప్పులు, ఉల్లిగడ్డలు, నూనెల ధరలు కూడా అడ్డూ అదుపులేకుండా పెరుగుతున్నాయి. ధరలను అదుపు చేసే విషయంలో కేంద్రం కనీసంగా అయినా రాష్ట్రాలతో మాట్లాడడం లేదు. ఎంతసేపు రాజకీయాలు, ఎన్నికల గొడవ తప్ప ప్రజల అవస్థలు పట్టడం లేదు. రాజకీయ అవినీతి కారణంగా ప్రజల సమస్యలు పక్కకు పోతున్నాయి. అలాగే రాజకీయ నాయకుల అవినీతిపై తక్షణం విచారణ జరిగేలా చట్టాల్లో మార్పులు రావాలి. సామాన్యులకు ఎలా అయితే చట్టబద్ధ విచారణ సాగి, శిక్షలు పడుతున్నాయో రాజకీయాల ను, పాలనను అడ్డం పెట్టుకుని కోట్లు గడిస్తున్న నాయకులకు కూడా అలాగే విచారణ జరగాలి. అందుకు తగ్గ కఠిన శిక్షలు పడాలి. ఇలాంటి సంస్కరణలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. అక్రమంగా వేలకోట్లు సంపాదిస్తున్న వారంతా మహా నేతాలుగా చలామణి అవుతున్నారు. ఇకపోతే రాష్ట్రాల్లో అధికారంలో ఉండగా అవినీతికి పాల్పడిన నేతలను విచారించి కఠినచర్యలు తీసుకునే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉండాలి. కేంద్రంలో అవినీతి జరిగితే కూడా నేతలను తక్షణం విచారించే రాజ్యాంగ వ్యవస్థ రావాలి. ఎప్పటికప్పుడు సంస్కరణలు చేసుకుంటూ.. రాజ్యాంగాన్ని సవరించుకుంటున్న మనం ఈ విషయంలో కూడా సవరణలకు పూనుకోవాలి. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడం వల్ల ఆయా నేతల కారణంగా ఎక్కువ శాతం అవినీతికి ఆస్కారం ఏర్పడింది. అలాంటి వారి పనిపట్టే చట్టబద్ధ వ్యవస్థ ఉండాలి. రాజకీయ పార్టీల నేతల అవినీతిపై సత్వర విచారణకు సుప్రీం సూచించినా అడుగు ముందుకు పడడం లేదు. ఈ క్రమంలో రాజకీయ వ్యవస్థలో మార్పులు రావాల్సిన అవసరం ఉంది. భారత జనాభా 140 కోట్లకు చేరిన క్రమంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడం లేదు. పెరుగుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా పంటల ఉత్పత్తి పెంచాలి. జనాభా నియంత్రణ చర్యలు కఠినంగా అమలు చేయాలి. పాలకుల్లో మార్పులు రావడం లేదు కనుక ప్రజల్లో చైతన్యం రావాలి. ఒకే పార్టీలో ఉంటున్న కొందరు గుత్తాధిపత్యం చెలాయి స్తున్నారు. పాలనలో ఒక్కరే నిరంతరంగా ఉండే విధానం పోవాలి. పార్లమెంట్, అసెంబ్లీలకు ఒక్కరినే నిరంతరంగా ఎన్నుకునే విధానం కూడా మంచిది కాదు. ఇలా చేయడం వల్ల కొందరే అధికారాన్ని గుప్పిట్లో పెట్టుకుని పెత్తనం చెలాయిస్తున్నారు. ఐదేళ్ల కాలానికి ఎన్నికైతే మరో ఐదేళ్ల అధికారం కోసం మాత్రమే ఓటుబ్యాంక్ ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో రాజకీయాల్లో రొటేషన్ పద్ధతి రావాలి. అమెరికా తరహాలో కేవలం రెండు పర్యాయాలు మాత్రమే ఎన్నికల్లో పోటీచేసే విధానం రావాలి. ఒక్కరే ఏళ్లతరబడి ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా గెలవకుండా రెండు టర్ముల కాలాన్ని పరిగణించాలి. దానిని కూడా నాలుగేళ్లకే కుదించాలి. ఈ మేరకు రాజ్యాంగంలో సవరణలు రావాల్సి ఉంది. అప్పుడే యువతకు అవకాశం వస్తుంది. యువత రాజీకాయల్లోకి వస్తేనే మార్పులు కూడా వస్తాయి. ఎన్నికల్లో పోటీ చేసేవారికి అర్హతలను కూడా నిర్ణయించాలి. ఇలా అర్హతలు లేకపోవడం వల్లనే స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందడం లేదు. కొందరే పాలకులుగా ఉంటూ..ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తున్నారు. అందుకే 77 ఏళ్ల స్వాతంత్ర్యోత్సవంలో ఇంకా పేదలు పేదలుగానే ఉన్నారు. ఆకలి కోసం అలమటిస్తున్న వారు అలాగే ఉన్నారు. రాజకీయ నేతలు కూడా పేదల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు. ఇదంతా కూడా పాలకుల నిర్లక్ష్యంగానే చూడాలి. మనం వేసే ఓటు సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. రాజకీయ నేతలను నిలదీయాలి. గ్రామస్థాయిలో నిలదీతలను ప్రజలు అలవర్చుకోవాలి. మన ఓటును ఆయుధంగా చేసుకుని దేశాన్ని సక్రంగా ముందుకు తీసుకుని వెళుతున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఏదో ఓటేశామన్న నిర్లిప్త ధోరణి కారణంగా పాలకులు రాజకీయాలను వ్యాపారంగా మార్చుకుని, అధికారం చేతబట్టి శాసిస్తున్నారు. వారి కుటుంబాలను యావత్తూ రాజకీయాల్లోకి దింపి వ్యాపారాలు చేసుకుంటున్నారు. ప్రజలను ఓటుబ్యాంకుగా తయారుచేసుకుని వారిని మభ్యపెట్టడం అలవర్చుకున్నారు. ఎన్నికల అక్రమాల్లో ఆరితేరిన నేతలంతా పాలకులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. ఓట్లను కొనుగోలు చేయడం ఎలాగో నేర్చుకున్నారు. తమకు అనుకూలమైన ఎన్నికల అధికారులను, పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకుని ఓట్లను వేయించుకుని ఎన్నికవుతున్నారు. ఈ విధానం పోవాలంటే ఎన్నికల్లో భారీ సంస్కరణలు రావాలి. ఒక్కరే నిరంతరంగా సర్పంచ్ నుంచి ఎంపి వరకు ఎన్నికయ్యే పద్ధతికి స్వస్తి పలకాలి. చట్టసభల్లో అమెరికా లాగా కేవలం రెండు పర్యాయాలు మాత్రమే పోటీచేసే అవకాశం మాత్రమే ఉండాలి. ఎంపి, లేదా ఎమ్మెల్యేగా గెలిచిన వారు రెండు టర్ములకు మించి పనిచేయకుండా చట్టబద్ధ విధానం అమల్లోకి తీసుకుని రావాలి. అలాగే ఒక్కచోట నుంచి పోటీ చేసేలా కూడా మార్పులు రావాలి. జీవితాంతం ఒక్కరే ఎంపిగా లేదా ఎమ్మెల్యేగా ఉండే విధానం పోవాలి. దీనికి తక్షణ రాజ్యాంగ సవరణ అవసరం. దీనిపై ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప వారు ప్రజల సమస్యలను చర్చించారు.కొందరు నాయకులు మాత్రమే నిరంతరంగా అధికారాన్ని అడ్డం పెట్టుకునే ఆగత్యం ఉండదు. అలాగే కుటుంబంలో ఒక్కరికి ఒకే పదవి అన్న విధానం కూడా రావాలి. వారసత్వ రాజకీయాలను అడ్డుకోవడానికి ఇది దోహద పడగలదు. దేశంలోని యువత, మేధావులు దీనిపై చర్చచేయాలి. రాజకీయ అవినీతిని నిరోధించేలా రాజ్యాంగ సంస్కరణలకు శ్రీకారం చుడితేనే మన ప్రజాస్వామ్యానికి అర్థం ఉంటుంది. మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. ఇలాంటి విషయాల్లో ఎంతమేరకు సత్ఫలితాలు సాధించామో ప్రజలు,మేధావులు చర్చించావాల్సిన అవసరం ఇప్పుడు ఏర్పడింది. అలాగే కొందరే ఎల్లకాలం పాలకులుగా ఉండడంతో భారత పాలనా తీరులో మార్పు రావడంలేదు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పరిఢవిల్లుతున్నా అది కేవలం పాలకులకు మాత్రమే ఉపయోగపడుతోంది. ఈ రకమైన సంస్కరణలకు జనం ఉద్యమించాలి. అప్పుడే పార్లమెంటులో చట్టం రాగలదు.

## హెజ్బొల్లా భీకర దాడి..

మొదటి పేజీ తరువాయి

అదే నిజమైతే గనుక తీవ్ర పరిణామాలే ఉంటాయి. అమెరికా నుంచి శ్రీలంక వరకు ప్రపంచంలో ఎన్నో దేశాలకు సైన్యాలు ఉండొచ్చు. కానీ, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) మాత్రం అత్యంత మేటి అని చెప్పక తప్పదు. చాలా చిన్న దేశానికి చెందినదే అయినా..ఐడీఎఫ్ చూపే తెగువ మామూలు స్థాయిలో ఉండదు. అయితే, తాజాగా ఐడీఎఫ్ చీఫ్ నే హతమార్చింది హెజ్బొల్లా అని అంటున్నారు. ఆ దేశంలోని బిన్యమిన ప్రాంతంలో ఉన్న సైనిక స్థావరమే లక్ష్యంగా హెజ్‌బొల్లా మానవ రహిత విమానాలు చేసిన దాడిలో నలుగురు ఇజ్రాయెల్ సైనికులు చనిపోయారని, దాదాపు 67 మంది గాయపడినట్లు తెలుస్తోంది. అయితే, ఐడీఫ్ అధిపతి, లెఫ్టినెంట్ జనరల్ హెర్జిహలేవి కూడా మృతుల్లో ఉన్నట్లు ప్రచారం మొదలైంది. అమెరికా కామెంటేటర్ జాక్సన్ హింక్లె సైతం దీనిని ప్రస్తావించడంతో గగ్గోలు రేగింది. ధ్రువీకరించిన (వెరిఫైడ్) ఎక్స్ ఖాతాల్లోనూ ఇదే ప్రచారమైంది. అయితే, కొద్దిసేపటి తర్వాత ఈ ప్రచారం తప్పంటూ జెరూసలెం పోస్టు కథనం ప్రచురించింది. హెజ్బొల్లా మానవ రహిత విమానాలు/డ్రోన్లు చేసిన దాడి ఇప్పటివరకు ఇజ్రాయెల్ పై జరిగిన అతిపెద్ద దాడుల్లో ఒకటిగా పేర్కొంటున్నారు. ఈ ప్రదేశం ఐడీఎఫ్ గోలాన్ బ్రిగేడ్ ట్రైనిస్ సెంటర్ లోని మెస్ గా చెబుతున్నారు. కాగా, డ్రోన్ల దండుగా రావడంతో ఇజ్రాయెల్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు ఏం చేయలేకపోయినట్లు తెలుస్తోంది. ఐడీఎఫ్ ప్రతినిధి హగారీ మాత్రం.. యుద్ధంపై తమకు పూర్తిగా పట్టు ఉందని ప్రకటించారు. ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను మానవ రహిత విమానం ఎలా తప్పించుకొందో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.లక్షన్నర రాకెట్లు హెజ్బొల్లా సొంతం. అయితే, దాని దగ్గర ఉన్న మిర్సాద్-1 రకం చాలా కీలకంగా చెబుతారు. దీంతోనే తాజాగా దాడి చేసిందని తెలుస్తోంది. 3 వేల మీటర్ల ఎత్తు దాకా ఎగురుతూ 40 కేజీల పేలుడు పదార్థాలతో ఈ డ్రోన్ 120 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలపై గంటకు 370 కిలోమీటర్ల వేగంతో దాడి చేస్తుందట. ఇరాన్ సూసైడ్ డ్రోన్ మొహాజిర్-2 శ్రేణికి చెందినది మిర్సాద్-1.. హెజ్‌బొల్లా ప్రధాన డ్రోన్. రెండేళ్లుగా వాడుతోంది. ఉగ్ర సంస్థ భారీ సంఖ్యలో రాకెట్లతో కలిపి మిర్సాద్-1 డ్రోన్లను ప్రయోగించిందని.. అందుకే ఇజ్రాయెల్ అడ్డుకోలేకపోయిందని నిపుణులు చెబుతున్నారు. ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను డ్రోన్లు తప్పించుకోవడం తొలిసారి అని ఇజ్రాయెల్ చెప్పింది. తమ డిఫెన్స్ ఫోర్స్ చీఫ్ చనిపోతే ఇజ్రాయెల్ ప్రతీకారం ఎలా ఉంటుందో ఊహించలేం.. దీనికి అమెరికా కూడా తోడుగా వస్తుంది. అసలే ఇరాన్ పై రేపోమాపో దాడి చేసేలా, వారి అణు స్థావరాలను లక్ష్యం చేసుకునేలా ఉంది ఇజ్రాయెల్. ఈ క్రమంలో ఐడీఎఫ్ చీఫ్ మరణం వారిని విపరీతంగా రెచ్చగొట్టినట్లే అవుతుంది.

## ప్రధాని మోడీతో అతిషి భేటీ

మొదటి పేజీ తరువాయి

సమావేశం ఎజెండా ఏమిటనేది మాత్రం వెంటనే తెలియలేదు. ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసం కేటాయింపుపై లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు, ప్రభుత్వానికి మధ్య మాటల యుద్ధం నడుస్తున్న తరుణంలో ప్రధానితో అతిషి సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రధానిని ఢిల్లీ సీఎం కలుసుకున్నట్టు పీఎంఓ ఒక ట్వీట్‌లో ధ్రువీకరించింది. అయితే ఇంతకు మించిన సమాచారం ఏదీ తెలియజేయలేదు. ప్రధానితో సమావేశమైనట్టు 'ఎక్స్' వేదకగా అతిషి తెలిపారు. ఢిల్లీ అభివృద్ధికి, సంక్షేమానికి కేంద్రం సహకరిస్తుందని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎక్సైజ్ పాలసీ కుంబకోణంలో ఐదు నెలల జైలు అనంతరం బెయిలుపై విడుదలైన అరవింద్ కేజీవ్రాల్ తన సీఎం పదవికి రాజీనామా చేయడంతో అతిషి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు.

### బిఆర్ఎస్ బాటలోనే

## కాంగ్రెస్ పాలన

మొదటి పేజీ తరువాయి

సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశానికి హాజరైన మంత్రి మాట్లాడారు. నూతనంగా గ్రామీణ మండల జిల్లా వ్యాప్తంగా నూతన కమిటీ సేకరణ ఏర్పాటు చేస్తామన్నారు. పేదలకు ఇళ్లు కట్టకుండా పేదల ఇళ్లను కూల్చేన్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీదన్నారు. అతి తక్కువ సమయంలో ప్రజల వ్యతిరేకతను కాంగ్రెస్ ప్రభుత్వం కూడగట్టుకుందని తెలిపారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల పాలు చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం మూసి సుందరీకరణ పేరుతో రూ.లక్ష 80 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి ఇంతవరకు డీపీఆర్ తయారు చేయలేదన్నారు. కాంగ్రెస్‌పై వ్యతిరేకతతోనే హర్యానా రాష్ట్రంలో బీజేపీకి ప్రజలు పట్టం కట్టారన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సహకరించకుండా ముందుకు పోనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జమ్మూ కాశ్మీర్ లో బీజేపీకి గణనీయంగా ఓట్ల శాతం పెరిగిందని పార్టీని కొనియాడారు. ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో బీజేపీకి అధిక ఓట్లు రావడం విశేషమన్నారు. దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటకం పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మోదీ ప్రధాని అయ్యాక ఆలయాల రూపురేఖలు మారుతున్నాయని చెప్పారు. భద్రాచలం, రామప్ప, జోగులాంబ, బల్కంపేట ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. వెయ్యి స్తంభాల మండపంలో పూజా కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. దేశ వ్యాప్తంగా 150 దేవాలయాలకు పూర్వవైభవం తీసుకొస్తున్నాం. ఇప్పుడు యువత కూడా పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నారు. దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణం పెరుగుతోంది. పెద్దలపై గౌరవం, దేశభక్తి, సమాజంపై బాధ్యత పెంచుకోవాలి. మరింత అంకితభావం, చిత్తశుద్ధితో దేశాభివృద్ధికి కృషి చేస్తాం. మోదీ ప్రభుత్వ హయాంలోనే రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో భద్రకాళి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

### ఉక్కు పిడికిలితో

## సమాధానం చెప్తాం

మొదటి పేజీ తరువాయి

కొండ కుటుంబం అంటే గిట్టని కొందరు వ్యక్తులు నీతిమాలిన పనులు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని ప్రాణప్రదంగా భావించే తమ పైన బురద చల్లడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నించారు. తన అనుచరులను గీసుకొండ పోలీస్ స్టేషన్లో నిర్బంధించారని, తెలిసి అక్కడికి వెళ్లానని ఇందులో తప్పేముందో చెప్పాలని ప్రశ్నించారు. ఏం జరిగిందో తెలుసుకోవడానికి స్టేషన్ కు వెళ్లానని చెప్పిన కొండా సురేఖ అంతకుమించి అక్కడ ఏమీ జరగలేదని వివరించారు. తమ అనుచరులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. కాగా మంత్రి కొండా సురేఖ వర్సెస్ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుంది. దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఫోటో పెట్టలేదని, ధర్మారం గ్రామంలోరేవూరి ఫ్లెక్సీలను చించి వేశారని రేవూరి వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవూరి ప్రకాష్ రెడ్డి వర్గీయులకు కొండా వర్గీయులకు మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో రేవూరి ప్రకాష్ రెడ్డి వర్గీయులపై కొండా వర్గీయులు దాడి చెయ్యటంతో, బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు దాడికి పాల్పడిన కొండా సురేఖ వర్గీయులను ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. గీసుకొండ పోలీస్ స్టేషన్ లో వీరిపైన కేసు నమోదు అయ్యింది. దీంతో కొండా వర్గీయులు ధర్మారం ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తా రోకో చేశారు. ఇక తన అనుచరుల అరెస్ట్ తో హుటాహుటిన నిన్న రాత్రి గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వెళ్ళిన మంత్రి కొండా సురేఖ అకారణంగా అరెస్ట్ చేసిన తమ అనుచరులను విడుదల చెయ్యాలని పోలీసులను కోరారు. గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వెళ్ళిన మంత్రి కొండా సురేఖ సీఐ సీట్లో కూర్చోవటం కూడా మరో వివాదంగా మారింది. కొండా సురేఖ గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వెళ్ళిన క్రమంలో హుటాహుటిన సీపీ అంబర్ కిషోర్ ఝూ కూడా గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వెళ్లి కొండా సురేఖతో మాట్లాడారు. తమ వారిపైన దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో సీపీ చర్యలు తీసుకుంటామని చెప్పటంతో సురేఖ శాంతించారు. అయితే కొండా సురేఖ తన అనుచరులను విడుదల చెయ్యాలని చెప్పినప్పటికీ వారిమీద నమోదైన కేసుల నేపథ్యంలో పోలీసులు వారిని విడిచిపెట్టలేదు.

### ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు

## అవకాశాలు తక్కువ

మొదటి పేజీ తరువాయి

పోషకాహార లోపం, ప్రమాదం వల్ల వికలాంగులుగా మారే ప్రమాదం వుందన్నారు. అందుకే వాళ్లకు ఉపాది అవకాశాలు కల్పించేందుకు ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌ను ప్రారంభించామని మంత్రి తెలిపారు. ప్రైవేటు ఉద్యోగాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు పాటించాలని, దివ్యాంగులు కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుంటే చాలని అన్నారు. సచివాలయంలో తెలంగాణ వికలాంగుల జాబ్ పోర్టల్‌ను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమ శాఖ డైరెక్టరెట్ హెల్ప్ లైన్‌లో పదిమందికి అపాయింట్మెంట్ ఆర్డర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, వికలాంగుల సహకార కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, దివ్యాంగులు, వయోవృద్ధులు, సాధికారత శాఖా జేడీ శైలజ, వికలాంగ సంఘాల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. వారి అర్హతను బట్టి ఉద్యోగాలు వస్తాయని, అందుకోసమే పోస్టల్‌లో అందుబాటులోకి తెచ్చామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. సంక్షేమ నిధుల నుంచి ఐదు శాతం దివ్యాంగులకు కేటాయిస్తున్నామని, ప్రైవేట్ ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రయత్నిస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు. గతంలో ఒక శాతం ఉంటే దాన్ని నాలుగు శాతానికి పెంచెందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు పాటిస్తామని చెప్పారు. సంక్షేమం, విద్యా, ఉద్యోగ రంగంలో దివ్యాంగులకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి వుందని స్పష్టం చేశారు. దివ్యాంగుల పరికరాల కోసం ఈ ఏడాది బ్జడెట్లో రూ. 50 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. దివ్యాంగులు అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. నేరుగా మాకే.. వారి సమస్యలను షేర్ చేయొచ్చునని, మెసేజ్ పాస్ చేస్తే చాలని.. వారి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.బ్యాక్ లాగ్ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని, చాల కాలంగా పెండింగ్‌లో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ పక్రియ మొదలుపెట్టామని మంత్రి సీతక్క తెలిపారు. దివ్యాంగుల స్వయం ఉపాధి కోసం చేయూతనిస్తామని చెప్పారు. కాగా మహిళా శిశు సంక్షేమ డైరెక్టరేట్ కాల్ సెంటర్లో పదిమంది దివ్యాంగులకు మంత్రి సీతక్క అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ అందజేశారు.

### డోనాల్డ్ ట్రంప్‌పై మరోమారు

## హత్యాయత్నం

మొదటి పేజీ తరువాయి

అయితే ట్రంప్‌నకు, ర్యాలీకి హాజరైన వారికి గానీ ఎలాంటి ముప్పు వాటిల్లలేదని వెల్లడించారు. నిందితుడు నకిలీ ప్రెస్‌కార్డు, ఎంట్రీ పాస్‌తో ర్యాలీ వేదికకు సమీపంలో లోడ్ చేసిన షాట్‌గన్, హ్యాండ్‌గన్, హై కెపాసిటీ గల మ్యాగజైన్‌తో తిరుగుతుండగా, అతడిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. అంతేకాకుండా నిందితుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసే మితవాద సంస్థలో సభ్యుడిగా ఉన్నట్లు గుర్తించామన్నారు. సీక్రెట్ సర్వీసెస్ సహాయంతో ట్రంప్‌పై జరగబోయే మరో హత్యాయత్నాన్ని ఆపగలిగామని అన్నారు.రివర్‌సైడ్ కౌంటీ షెరీఫ్ డిపార్ట్‌మెంట్ వెల్లడించిన వివరాల ప్రకారం నిందితుడు శనివారమే జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యాడని, అతడి వాహనానికి కూడా రిజిస్ట్రేషన్ లేదని పేర్కొన్నారు. కారులో మందుగుండు సామగ్రి, తుపాకులు లభించాయన్నారు. నకిలీ పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్ సైతం ఉండటం తో హత్య అనంతరం విదేశాలకు పారిపోవడానికి ఏర్పాట్లు చేసుకున్నట్లు పోలీసులు అనుమాని స్తున్నారు. అయితే విచారణలో భాగంగా నిందితుడు మాట్లాడుతూ.. తనపై వస్తున్న ఆరోపణలను కొట్టిపడేశాడు. తాను ట్రంప్‌నకు మద్దతుదారుడినని పేర్కొన్నాడు. తన వద్ద ఉన్న ఆయుధాలను 2022లో వ్యక్తిగత రక్షణ కోసం కొనుగోలు చేసినట్లు వెల్లడించాడు. వాటిని తీసుకొని బట్లర్ ప్రాంతం మీదుగా వెళ్తున్న సమయంలో పోలీసులు దాడి చేసి, బలవంతంగా తన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారని నిందితుడు ఆరోపించాడు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై దుండగులు పలుమార్లు హత్యాయత్నానికి పాల్పడ్డారు. గత జులైలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ప్రచార సభ నిర్వహించారు. ఆ సమయంలో థామస్ మాథ్యూ క్రూక్స్ అనే యువకుడు ట్రంప్‌పై కాల్పులు జరిపాడు. ఆ కాల్పుల్లో ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి తూటా దూసుకెళ్లింది. వేగంగా స్పందించిన అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయన్ను కాపాడారు. మరోసారి ఎ÷-లోరిడాలోని వెస్ట్ పామ్‌బీచ్‌లో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా ట్రంప్‌పై హత్యాయత్నం చోటుచేసుకుంది. ఫెన్సింగ్ నుంచి నిందితుడు తుపాకీతో రావడాన్ని గమనించి భద్రతా బలగాలు కాల్పులు జరిపారు. ఆ వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

### మూసీ ఉనికినే దెబ్బతీసేలా

## రాడార్ సెంటర్

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేళ్ల సమయంలో ఎంత ఒత్తిడి తెచ్చినప్పటికీ తమ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అంగీకారం తెలపలేదని కేటీఆర్ గుర్తు చేశారు. దేశంలోనే అటవీ సామర్థ్యాన్ని పెంచేందుకు హరితహారం చేపట్టి అటవీ విస్తీర్ణాన్ని బీఆర్ఎస్ సర్కార్ పెంచిందన్నారు. అలాంటిది రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు 2900 ఎకరాల అటవీ భూభాగాన్ని నాశనం చేసేలా చర్యలు చేపట్టడమేమిటని కేటీఆర్ ప్రశ్నించారు. ంగానది జన్మస్థానం గంగోత్రి వద్ద 150 కిలోమీటర్ల పరిధిని కేంద్రం ఎకో సెన్సిటివ్ జోన్‌గా ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. గంగోత్రికి ఒక న్యాయం, మా మూసీ నదికి మరో న్యాయమా అంటూ నిలదీశారు. దామగుండంలో ఏర్పాటు చేస్తున్న రాడార్ కేంద్రం వికారాబాద్ అడవుల్లోనే మూసీ జన్మస్థానంలోనే ఉందన్నారు. నది పుట్టిన ప్రాంతాన్ని 'ఎకో సెన్సిటివ్ జోన్'గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నేవీ రాడార్ ఏర్పాటుతో మూసీ నది అంతర్ధానం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 'సోర్స్ ఆఫ్ ద రివర్'పై ఇది గొడ్డలి పెట్టని చెప్పారు. మూసీ నది పురుడు పోసుకున్న చోట 12 లక్షల చెట్ల నరికివేతతో కోలుకోలేని అనర్థం జరుగుతుందన్నారు. పర్యావరణ సమతుల్యతకు పెను ప్రమాదాన్ని సృష్టించే ఈ ప్రాజెక్టును విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాడార్ కేంద్రానికి వ్యతిరేకంగా పర్యావరణ వేత్తలతో కలిసి బీఆర్ఎస్ పోరాటం.. ÷ఔసీ నదిని ఫణంగా పెట్టేందుకు సహకరిస్తూ మరో వైపు మూసీ పరిరక్షణ అంటూ ముఖ్యమంత్రి డ్రామాలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మూసీ పరిరక్షణపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాడార్ నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లో అంగీకారం తెలిపేది కాదన్నారు. మూసీ పేరుతో వేల కోట్ల దోపిడీ చేయాలన్న ఆలోచనే తప్ప నిజంగా నది పరిరక్షణపై ఈ ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు. దేశ రక్షణ విషయంలో తెలంగాణ ముందుంటుంది కానీ జనావాసాలు లేని చోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసి నష్టం చేస్తామంటే అంగీకరించమని చెప్పారు. రాడార్ కేంద్రానికి వ్యతిరేకంగా పర్యావరణ వేత్తలతో కలిసి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## జానీ మాస్టర్‌కు చుక్కెదురు

### బెయిల్ పిటిషన్ కొట్టేసిన కోర్టు

హైదరాబాద్,అక్టోబర్14తెలంగాణ వీణ:

ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు రంగారెడ్డి జిల్లా కోర్టులో చుక్కెదురు అయ్యింది. బెయిల్‌పై తనను విడుదల చేయాలంటూ జానీ వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. బాధితురాలిని, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని అభిప్రాయపడిన కోర్టు ఆయనకు రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. మహిళా కొరియోగ్రాఫర్‌పై అత్యాచారం, బెదిరింపుల కేసులో జానీ మాస్టర్‌ను నార్సింగి పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే తనకు నేషనల్ అవార్డు వచ్చిందని, అక్టోబర్ 8న అవార్డు తీసుకునేందుకు బెయిల్ ఇవ్వాలని ఆయన ఇటీవల రంగారెడ్డి జిల్లా కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు అక్టోబర్ 6నుంచి 10వరకూ జానీ మాస్టర్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. అయితే లైంగిక ఆరోపణల నేపథ్యంలో జానీకి అవార్డును కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. తాజాగా ఆయన మళ్లీ తనకు బెయిల్ ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సోమవారం విచారణ చేపట్టిన రంగారెడ్డి కోర్టు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. సాక్ష్యులను ప్రభావితం చేస్తారనే నార్సింగి పోలీసుల వాదనతో ఏకీభవించింది. అలాగే ఆయనకు ఇచ్చిన మధ్యంతర బెయిల్ రద్దు చేయాలని ప్రతివాదుల వాదన మేరకు దాన్నీ రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం చంచల్ గూడ జైలులో జానీ మాస్టర్ ఉన్నారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## అమ్మల గన్న యమ్మ ముగురమ్మల మూలపుటమ్మ విజయ వాడ కనక దుర్గమ్మ ను దర్శించు కున్న మున్సిపల్ చేర్మేన్

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

శ్రీ దుర్గా శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారి దీక్షలో ఉండి ఈరోజు అమ్మవారి శరన్నవరాత్రుల అనంతరం నిమజ్జనం తర్వాత శ్రీ విజయవాడ కనకదుర్గ అమ్మవారి దర్శనించుకున్న యాదాద్రి మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ కుటుంబ సభ్యులు





## దసరా శుభాకాక్షలు తెలిపిన బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని,రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని, హైదరాబాద్ లోని వారి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ..కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం ..టీపీసీసీ జనరల్ సెక్రటరీ జనగామ ఉపేందర్ రెడ్డి





## తన కుమార్తె వివాహానికి ఆహ్వానం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**తెలంగాణ వీణ మల్కాజ్గిరి,..**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసిన మాజీ మంత్రి మల్లారెడ్డి, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కలిసి తమ కుమార్తె అను శ్రేయ వివాహానికి రావాలని కోరుతూ ఆహ్వాన పత్రిక ను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు.



## హిందూ దేవాలయాలపై దాడులు ఆపకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తాం... మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్

**తెలంగాణ వీణ ,మల్కాజ్గిరి.**


గత కొన్ని రోజులుగా వరుసగా హిందూ దేవాల యాపై దాడులు జరుగుతున్న ముఖ్య మంత్రి మొద్దు నిద్ర పోతున్నారు మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్ ఆరోపించారు. ఈ సంద ర్భంగా కార్పొ రేటర్ మాట్లాడుతూ సికింద్రా బాద్ ముత్యాలమ్మ దేవాలయాన్ని ముష్క రులు ద్వంసం చెయ్యడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామని తెలిపారురోహింగ్యలు వలస కార్మికుల వేషం లో నగరం లో జోరబడి విధ్వంసం సృష్టిస్తున్న ప్రభుత్వం ఎం చేస్తోంది ప్రభుత్వంపై విలుచుకుపడ్డారు. వెంటనే సికింద్రా బాద్ ముత్యాలమ్మ దేవాలయాన్ని ముఖ్య మంత్రి దర్శించి, పోలీసు అధికారులతో సమీక్ష జరుపాలి అన్నారు. ఇటువంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా పటిష్ట మైన చెర్యలు చెప్పటక పోతే రేవంత్ రెడ్డిలిఇల్లు ముట్టడిస్తాం అన్నారు.



# ప్రొఫెసర్. సాయిబాబా భౌతికకాయానికి పలువురు ప్రముఖుల నివాళులు..

## నివాసం వద్ద బారీగా తరలివచ్చిన అభిమానులు...





**తెలంగాణ వీణ, హైదరాబాద్**

ఢిల్లీ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్, పౌర హక్కుల ఉద్యమకారుడు జీఎన్ సాయిబాబా భౌతికకాయానికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. సోమవారం ఉదయం మౌలాలి జవహర్‌నగర్‌లోని శ్రీనివాసా హైట్స్ వద్ద ఆయన అభిమానులు, ప్రజా, విద్యార్థి సంఘాలు వామపక్ష నేతలు రాజకీయ ప్రముఖులు సాయిబాబా భౌతిక కాయానికి నివాళులర్పించారు. మధ్యాహ్నం వరకు మౌలాలీలోని ఆయన నివాస ప్రాంగణంలోనే ప్రజల సందర్శనార్థం ఉంచి అంతిమయాత్రను సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రి వరకు నిర్వహించారు. తొంబై శాతం అంగవైకల్యంతో వీల్‌చైర్‌కే పరిమితమైన సాయిబాబా, మావోయిస్టులతో సంబంధాలున్నాయన్న ఆరోపణపై ఆయనతోపాటు మరో ఐదుగురికి మహారాష్ట్ర గడ్చిరోలి ట్రయల్‌కోర్టు జీవితఖైదు విధించడంతో జైలు జీవితం గడిపారు. ఈ సంవత్సరం మార్చి 5న ముంబయి హైకోర్టు సాయిబాబాను నిర్దోషిగా ప్రకటించి నాగ్‌పూర్ జైలు నుంచి విడుదల చేసింది. మానవహక్కుల ఉద్యమకారుడు, రచయిత, విద్యావేత్తగా సాయిబాబా గుర్తింపు పోందారు. సాయిబాబా మరణం ప్రభుత్వ హత్యగానే పలువురు నేతలు పేర్కొన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు, కేటీఆర్, కేశవరావు, ప్రొ. కోదండరాం, అల్లం నారాయణ, హరగోపాల్, విమలక్క, జనశక్తి నేత అమర్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలమల్లేష్, ఏఐటీయూసీ నాయకులు వీఎస్ బోస్, పత్రికా సంపాదలు శ్రీనివాస్, రాంచంద్రామూర్తి లతో పాటు పలువు సాయిబాబకు నివాళులర్పించారు.

### హక్కుల కోసం పోరాడిన వ్యక్తి : హరీశ్‌రావు

సాయిబాబా భౌతిక కాయానికి మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీశ్‌రావు నివాళి అర్పించారు. సుధీర్ఘ కాలం జైలు జీవితం గడిపి, నిర్దోషిగా బయటకు వచ్చిన కొద్ది రోజుల్లోనే ప్రొఫెసర్ సాయిబాబా మరణించడం బాధకరమని, సాయిబాబా వేదనకు సమాధానం ఎవరు చెబుతారని బీఆర్ ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మౌలాలి లోని సాయిబాబా నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి హరీశ్‌రావు నివాళులు అర్పించారు. సాయిబాబా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. సమాజంలో మార్పు, హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. హక్కుల కోసం పోరాడేవారిపై అక్రమ కేసులు పెట్టడం బాధాకరమన్నారు.

### సాయిబాబా మరణం బాధాకరం– బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

హక్కుల ఉద్యమకారుడు, ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా అకాల మరణం బాధాకరం. ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశంలోని ప్రజా ఉద్యమాలకు సాయిబాబా మరణం తీరనిలోటన్నారు. కుటుంబసభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశంలోని ప్రజా ఉద్యమాలకు ప్రొఫెసర్ సాయిబాబా మరణం తీరని లోటన్నారు. సుధీర్ఘ కాలం జైలు జీవితం గడిపి, నిర్దోషిగా బయటకు వచ్చిన కొద్ది రోజుల్లోనే ప్రొఫెసర్ సాయిబాబా మరణించడం బాధకరమని, సాయిబాబా వేదనకు సమాధానం ఎవరు చెబుతారని బీఆర్ ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మౌలాలి లోని సాయిబాబా నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి హరీశ్‌రావు నివాళులు అర్పించారు. సాయిబాబా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

### సాయిబాబా మృతికి కేంద్రమే బాధ్యత – కోదండ రాం

సాయిబాబాపై కేంద్రం అణచివేత ధోరణితో వ్యవహరించిందని ప్రొ.కోదండరామ్ తెలిపారు. ఆయన మృతికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ మౌలిక సూత్రాల అమలు కోసం సాయిబాబా పోరాడారని తెలిపారు. ప్రజాస్వామ్యవాదులంతా ఆయన నిర్బంధాన్ని ఖండించారన్నారు.

### కేటీఆర్ కు నిరసన సెగ... కేటీఆర్ గో బ్యాక్ అంటూ నినాదాలు....

మౌలాలీ జవహార్ నగర్ లోని శ్రీనివాస్ హైట్స్ లోని సాయిబాబా భౌతిక కాయానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యేలు మాదవరం కిష్టారావు , వివేకానందగౌడ్ , కలేరు వెంకటేష్ లతో సుమన్ పార్టీ నాయకులతో కలిసి నివాళు లర్పించారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే పౌరహక్కుల నేతలపై కేసులు బనాయించారనీ, సాయిబాబా జైలుజీవితం గడిపారని పౌరహక్కుల నేతలు బీఆర్ఎస్ గో బ్యాక్, కేటీఆర్ గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. తొంబై శాతం అంగవైకల్యం ఉన్న సాయిబాబాను జైల్లో పెట్టారనీ, జైలులో ఉన్నప్పుడు స్పందించనీ నేతలు ఇప్పుడొచ్చి నివాళులర్పించడం ఎంతవరకు సమంజసని పలువురు పౌరహక్కుల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కేటీఆర్ వెనుదిగిరి వెళ్లారు. బీఆర్ఎస్ జిందాబాద్ అంటూ పార్టీ నేతలు నినాదాలు చేయడంతో ఒక్క సారిగి స్వల్ప ఉద్రిత్తతకు దారీ తీసింది. బీజేపీ, బీఆర్ఎస్ వైఖరీ వల్లే ప్రొపెసర్ సాయిబాబా ఆనారోగ్యానికి గురై మరణించాడనీ ఇది ప్రభుత్వ హాత్యేనని పలువురు పేర్కొన్నారు.






# శివుడి సన్నిది లో రుద్ర హెూమం

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

యాదగిరి గుట్ట కొండ పైన ఉన్న పర్వత వర్ధిని రామ లింగేశ్వర స్వామి సన్నిధిలో సోమవారం సందర్భంగా స్వామి వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు రుద్ర హెూమం వేద పండితుల ఆద్వర్యం లో ఘనంగా చేశారు





# ఆరోగ్య కేంద్రాల్లో కేంద్ర బృందం పర్యటన...

**తెలంగాణవీణ, కాప్రా**

కేంద్ర ప్రభుత్వానికి చెందిన పర్యవేక్షక బృందం సోమవారం జిల్లా లోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఇందులో బాగంగానే కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ను సందర్శించి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై కీలకమైన సూచనలు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి. రఘునాథ స్వామి కేంద్ర బృందంతో సమీక్షలో పాల్గొన్నారు. ప్రధానంగా వ్యాక్సిన్ లాజిస్టిక్స్, పుట్టిన వెంటనే ఇచ్చే టీకాల ప్రక్రియ,అనాఫైలాక్సిస్ కిట్‌ల వంటి కీలక వనరుల లభ్యతపై దృష్టి సారించారు. పర్యవేక్షక బృందం పుట్టిన వెంటనే ఇచ్చే టీకాల నిర్వహణను సమీక్షించింది, టీకాలు తక్షణం అందుతున్నాయా అనే అంశాన్ని పరిశీలించారు. తల్లులతో చర్చలు జరిపి,ఎంసీపీ కార్డుల ద్వారా టీకా ప్రగతిని ట్రాక్ చేయడం ఎలా జరుగుతో పరిశీలించారు. పుట్టిన వెంటనే టీకాలు ఎందుకు ఇవ్వలేకపోయారు అనే కారణాలను కూడా విశ్లేషించారు. ఈ పరిశీలనలో ఉపజిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారిలు డా సత్యవతి, డా శోభ , జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డా సరస్వతి పాల్గొన్నారు.



# దసరా పండగతో పెరిగిన మద్యం అమ్మకాలు

## ఒక్కరోజే 200 కోట్ల అమ్మకాలు

## జరిగినట్లు వెల్లడి

**హైదరాబాద్,అక్టోబర్14(తెలంగాణ వీణ):**

దసరా పండుగ నేపథ్యంలో తెలంగాణలో జోరుగా మద్యం అమ్మకాలు కొనసాగాయి. రాష్ట్రంలో దసరా మద్యం అమ్మకాలు రూ. 1100 కోట్లు దాటాయి. ఈ నెల 11న ఒక్కరోజే రూ.200.44 కోట్లు, 10న రూ.152 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. అక్టోబర్ 1 నుంచి 10 వరకు రూ.852.40 కోట్ల విలువైన మందు అమ్ముడైనట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. బార్లు, మద్యం దుకాణాలతో పాటుగా పబ్ లలోనూ అమ్మకాలు పెరిగాయి. దీంతో సర్కార్ ఖజానాకు.. మద్యం భారీగా ఆదాయం తెచ్చి పెట్టింది. మద్యం అమ్మకాల్లో ఎప్పటిలాగే హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1,171బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటుగా పబ్బుల్లోనూ మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. దసరాకు ముందు నుంచే మొదలైన మద్యం కిక్కు శని, ఆదివారాల్లో పీక్స్‌కు చేరింది. సెప్టెంబర్ 30 వరకు 2 వేల 838 కోట్ల అమ్మకాలు జరగ్గా? అక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ 1,100 కోట్ల మేర విలువైన 10 లక్షల 44వేల కేసుల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. 10 రోజులవ్యవధిలోనే 17 లక్షల 59 వేల బీర్లు అమ్ముడుపోయాయట. మద్యం అమ్మకాల్లో ఉమ్మడి రంగారెడ్డి టాప్‌లో ఉండగా ఉమ్మడి కరీంనగర్, నల్లగొండ, వరంగల్ జిల్లాలు తర్వాతి మూడు స్థానాల్లో ఉన్నాయి.

# రాగల ఐదురోజులు వర్షాలు

## వాతావరణకేంద్రం హెచ్చరిక

**హైదరాబాద్,అక్టోబర్14(తెలంగాణ వీణ):**

తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు అవకాశం ఉందని పేర్కొంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని.. వాయువ్య దిశగా కదులుతూ మరింత బలంగా మారుతుందని పేర్కొంది. మంగళవారం ఉదయం వరకు మధ్యబంగాళాఖాతం వరకు చేరుతుందని చెప్పింది. ఆ తర్వాత రెండురోజుల్లో మరింత ముందుకు కదులుతూ పశ్చిమ వాయువ దశగా కదులుతూ తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఏపీ తీరాలకు చేరే అవకాశం ఉందని వెల్లడించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలుపడుతాయని చెప్పింది. మంగళవారం నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, జనగాం, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

# దర్బంగా ఎక్స్‌ప్రెస్ రైలు దుర్ఘటన 16,17 తేదీల్లో చెన్నైలో విచారణ

## సమాచారం ఉంటే ఇవ్వాలని

## రైల్వే శాఖ వినతి

**చెన్నై,అక్టోబర్14(తెలంగాణ వీణ):**

ఈనెల 11న తమిళనాడులోని కవరైపెట్టై రైల్వేస్టేషన్ సమీపంలో గూడ్స్ రైలును మైసూరు- దర్భంగా ఎక్స్‌ప్రెస్ ఢీకొన్న ప్రమాదంలో పలువురు గాయపడిన సంగతి తెలిసిందే. కాగా ఈ ఘటనపై విచారణ కొనసాగుతోంది. ఈ నెల 16, 17వ తేదీల్లో భాగమతి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంపై చెన్నైలో రైల్వే ఉన్నతాధికారులు దర్యాప్తు చేయనున్నారని రైల్వే ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ నేపథ్యంలో ఘటనకు సంబంధించిన సమాచారం ఏదైనా ఉంటే ప్రజలు తమను సంప్రదించాలని దక్షిణ రైల్వే సోషల్ మీడియా వేదికగా ప్రకటన వెలువరించింది. రైలు ప్రమాదంపై అధికారులు భిన్న కోణాల్లో విచారణ జరుపుతున్నారు. ప్రమాదానికి కారణం సాంకేతిక లోపమా? సిగ్నలింగ్ వైఫల్యమా? కుట్ర కోణమా ఇతర కారణాలేమైనా ఉన్నాయా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ఎవరి వద్ద అయినా ఆధారాలు ఉంటే..వాటితో పాటు చట్టబద్ధమైన విచారణకు హాజరు కావాలని కోరారు. కాగా ఈ కేసు విచారణ పార్క్ టౌన్‌లోని చెన్నై డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్‌ఎం) కార్యాలయంలో రైల్వే భద్రత కమిషనర్ నేతృత్వంలో జరగనున్నట్లుగా వెల్లడించారు. మైసూరు నుంచి తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మీదుగా బిహార్‌లోని దర్భాంగ వెళ్లాల్సిన భాగమతి ఎక్స్‌ప్రెస్ (12578) రైలు శుక్రవారం వేగంగా వచ్చి తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లా కవరైపెట్టై రైల్వేస్టేషన్ సమీపంలో గూడ్స్ రైలును ఢీకొన్న విషయం తెలిసిందే. దీంతో 13 కోచ్‌లు పట్టాలు తప్పాయి. కొన్ని చెల్లాచెదురుగా పడిపోగా, మరికొన్ని ఒకదాని పైకి మరొకటి ఎక్కాయి. ఈ ప్రమాదంపై స్టేషన్ మాస్టర్ ఫిర్యాదు మేరకు తిరువళ్లూరు పోలీసులు నాలుగు సెక్షన్ల కింద ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. ఈ ఘటనకు గల కారణాలను తెలుసుకోవడానికి ఎన్‌ఐఏతో సహా వివిధ ఏజెన్సీల బృందాలు దర్యాప్తు చేస్తున్నాయి.

# క్యాట్‌ను ఆశ్రయించిన ఐఏఎస్‌లు

## తెలంగాణలోనే కొనసాగించాలని రిక్వెస్ట్

**హైదరాబాద్,అక్టోబర్14(తెలంగాణ వీణ):**

తెలంగాణ కేడర్‌కు చెందిన పలువురు ఐఏఎస్ అధికారులను డీవోపీటీ ఏపీకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నలుగురు ఐఏఎస్ అధికారులు సోమవారం కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు వాకాటి కరుణ, వాణి ప్రసాద్, ఆమ్రపాలి, సృజన వేర్వురుగా క్యాట్‌లో పిటిషన్లు దాఖలు చేశారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయాలని ఐఏఎస్ అధికారులు కోరారు. తెలంగాణలోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అధికారుల పిటిషన్లపై క్యాట్ మంగళవారం విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఏపీ విభజన నేపథ్యంలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు కేంద్రం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేంద్రం సర్దుబాటు చేసింది. ఈ సమయంలో ఐఏఎస్ అధికారులను ఏపీ, తెలంగాణ కేడర్‌లకు కేటాయించింది. అయితే, ఇందులో కొందరు అధికారులు తమను ఏపీ కేడర్‌కు కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ కేడర్‌గా గుర్తించాలని కోరుతూ పలు కారణాలను చూపించారు. అయితే, ఈ విషయంలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ క్యాట్‌ను ఆశ్రయించగా.. అధికారుల అభ్యర్థనను క్యాట్ పరిగణలోకి తీసుకున్నది. అయితే, ఈ తీర్పును డీఓపీటీ తెలంగాణ హైకోర్టు సవాల్ చేసింది. 2023 మార్చిలో పిటిషన్‌పై విచారించింది. అధికారుల అభ్యర్థనను పరిశీలించాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీంతో దీపక్ ఖండేకర్ ఏకసభ్య కమిషన్‌ను కేంద్రం ఈ ఏడాది మార్చి 21న ఏర్పాటు చేసింది. కమిటీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల అభ్యర్థనలను పరిశీలించింది. వ్యక్తిగతంగానూ విచారించి.. అభ్యర్థలను తిరస్కరించింది. ఈ క్రమంలో డీఓపీటీ ఏపీ కేడర్‌కు కేటాయించిన ఆలిండియా సర్వీస్ అధికారులను ఏపీ కేడర్‌కు వెళ్లాల్సిందిగా ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 16లోగా ఏపీలో రిపోర్ట్ చేయాలని డీఓపీటీ స్పష్టం చేసింది. అయితే, డీఓపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ నలుగురు అధికారులు క్యాట్‌ని ఆశ్రయించారు.

# బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం

## తిరుమలలో ముందస్తు జాగ్రత్తలపై అధికారుల సమీక్ష

## విఐపి సిఫారసు లేఖలు ఆమోదించరాదని నిర్ణయం

**తిరుమల,అక్టోబర్14(తెలంగాణ వీణ):**

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో రానున్న మూడు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. స్వామి దర్శనానికి చేరుకున్న భక్తులకు త్వరగా దర్శనం కల్పించేందుకు నిర్ణయించింది. ఈ క్రమంలో విఐపి సిఫార్సు లేఖలను ఆమోదించరాదని ఉన్నతస్థాయి సమావేశంలో నిర్ణయించారు. అలాగే విపత్తు నిర్వహణ ప్రణాళికపై తితిదే అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి ఈవో శ్యామలరావు వర్చువల్ విధానంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. రాగల 36 గంటల్లో భారీ వర్ష సూచనపై సమావేశంలో చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో తితిదే జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, సీఈ సత్యనారాయణ, ఇతర విభాగాధిపతులు, జిల్లా పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా శ్రీవారి ఆలయంలో 16న వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. 15న సిఫార్సు లేఖలు అనుమతించకూడదని, అలాగే భక్తుల భద్రత దృష్ట్యా బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ఈవో ప్రకటించారు. అధికారు లందరూ విపత్తును ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని ఈవో సూచించారు. 2021లో భారీ కొండ చరియలు విరిగి పడిన ఘటనతో తితిదే 700 పేజీల విపత్తు నిర్వహణ ప్రణాళిక రూపొందించిందన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఈ ప్రణాళిక మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉందని అధికారులకు చెప్పారు. ఈవో స్థాయిలో విపత్తుల నివారణ ఎగ్జిక్యూటివ్ కమిటీ, అడిషనల్ ఈవో ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణ సమన్వయ కమిటీ ఉందన్నారు. అగ్నిమాపక శాఖ, ఆరోగ్య శాఖ, విజిలెన్స్ విభాగం, ఇతర కీలకమైన శాఖల విభాగాధిపతులు తమ సిబ్బందితో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఘాట్ రోడ్లపై ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి. విద్యుత్ అంతరాయం ఏర్పడితే జనరేటర్లు నడపడానికి ముందస్తు జాగ్రత్తగా తగినంత డీజిల్ అందుబాటులో ఉంచుకోవాలి. ఐటీ విభాగం వారు భక్తులకు వసతి, దర్శనం, ప్రసాదాల తయారీ కార్యాకలాపాలకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే చర్యల్లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ అంబులెన్సులను అందుబాటులో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలి. ఇంజనీరింగ్ విభాగం వారు డ్యామ్ గేట్లను పర్యవేక్షించాలి. ట్రాఫిక్ పోలీసులు ఇంజినీరింగ్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలి. ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైతే వేగంగా స్పందించేందుకు అగ్ని మాపక సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి. ప్రజా సంబంధాల విభాగం వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఎస్వీబీసీ, మీడియా, తితిదే సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ భక్తులను అప్రమత్తం చేయాలని అధికారులను ఈవో ఆదేశించారు.

# సాయిబాబాకు ఘనంగా నివాళి

## గన్‌పార్క్ వద్ద నివాళి అర్పించిన ప్రముఖులు

## అనంతరం గాంధీ ఆస్పత్రికి బాడీ అప్పగింత

**హైదరాబాద్,అక్టోబర్14(తెలంగాణ వీణ):**

గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద ప్రొఫెసర్ సాయిబాబా పార్థివదేహానికి పలువురు నివాళులర్పించారు. అనంతరం ఇంటికి తరలించగా పలువురు నివాళి అర్పించారు. తదుపరి పార్థివదేహాన్ని గాంధీ ఆస్పత్రికి అప్పగించారు. అంతకుముందు గన్ పార్క్ వద్దసీపీఐ నేత నారాయణతో పాటు పలువురు వామపక్ష నేతలు అంజలి ఘటించారు. సాయిబాబా అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చారు. కామ్రేడ్ సాయిబాబా అమర్‌రహే, లాల్ సలాం, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. గన్‌పార్కు వద్ద 5 నిమిషాల సంతాప సమావేశం ఏర్పాటు చేస్తామని కుటుంబసభ్యులు, అభిమానులు కోరగా.. పోలీసులు నిరాకరించారు. సాయిబాబా పార్థివదేహాన్ని అంబులెన్స్‌లోనే ఉంచి నిర్వహిస్తామని చెప్పినా అనుమతి ఇవ్వలేదు. దీంతో సాయిబాబా అభిమానులు, పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. అనంతం సాయిబాబా భౌతికకాయాన్ని మౌలాలిలోని ఆయన నివాసానికి తరలించారు. పుస్తకాలు కాకుండా సమాజాన్ని చదివేవారు మేధావులని సీపీఐ నేత నారాయణ అన్నారు. సాయిబాబా అలాంటి వ్యక్తి అని కొనియాడారు. గన్‌పార్కు వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. సాయిబాబాను పదేళ్లు అన్యాయంగా జైల్లో నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. దోషి ఎవరో తేల్చాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తికి లేఖ రాస్తామని నారాయణ చెప్పారు.

# భజన చేతము రారండి

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట**

సోమవారం సందర్భంగా యాదగిరి పల్లి శివాలయం లో హరి నామ సంకీర్తనలు శివ భజన లు భక్తి శ్రద్ధలతో స్వామి వారిని సేవించూ కున్నారు ఈ కార్యక్రమం లో కొంగరి లావణ్య, భాగ్యమ్మ రాగిరు, అంజయ్య, మరాగోని శ్రీ రామ్ మూర్తి గౌడ్ మల్లేష్ చిన్నం జాంగీర్ తాళ్ళ కిరణ్ కుమార్ పాల్గొన్నారు





# డ్రగ్స్ నియంత్రణ, సైబర్ నేరాల పైన అవగాహన సదస్సు..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

డ్రగ్స్ నియంత్రణ, సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమం. ప్రస్తుతం డ్రగ్స్ నేరాల పైన కఠిన శిక్షల గురించి వివరించారు. సైబర్ నెలలో ముఖ్యంగా జాబ్స్ ఫ్రాడ్స్, బిజినెస్ ఫ్రాడ్స్ , సోషల్ మీడియా వెబ్సైట్లో ఫ్రాడ్స్ పైన వివరించారు.






# కార్యకర్తలకు అండగా ఉంటాం... కేటీఆర్...

**తెలంగాణవీణ, కాప్రా**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కార్యకర్తలకు అధిష్ఠానం ఎల్లవేళలా అండగా నిలుస్తుందనీ టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ కు చెందిన తెలంగాణ ఉద్యమ నేత వంశరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు నరసింహ వంశరాజును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటు చేసిన కార్యకర్తలు విస్మరించకూడదని శాసనసభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నాయకులు మహేష్ గౌడ్, స్వామి, కార్పొరేటర్ పొన్నాల దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# వైద్యవిద్యార్థినికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం ..

## మాజీమంత్రి కేటీఆర్ చేతులమీదుగా చెక్కు అందజేత

**తెలంగాణవీణ , కాప్రా**

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరో వైద్యవిద్యార్ధీకి ఆర్థిక సహాయం అందజేశారు. చర్లపల్లి డివిజన్ మధు సుధన్ రెడ్డి కాలనీకి చెందిన లింగోజీ రమేశ్ ,మంగమ్మ కుమార్తె తేజ శ్రీ కొత్త గూడం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు రూ. 29 వేల రూపాయల చెక్కును సోమవారం మాజీ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో చర్లపల్లి డివిజన్ నాయకులు మహేష్ గౌడ్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# దుర్గామాత శోభాయాత్రలో ఎమ్మెల్యే జిఎంఆర్

**తెలంగాణ వీణ రామచంద్రాపురం**

శ్రీ దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని గౌనెమ్మ బస్తీ రామేశ్వరం బండ జిహెచ్ఎంసి కాలనీలలో ఏర్పాటు చేసిన దుర్గామాత శోభాయాత్రలలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ మాజీ సర్పంచ్ అంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# జెండా ఆవిష్కరణ కార్యక్రమం పాల్గొన్న మాజీ ఎంపీటీసీ సొంటకే గజానంద్

**తెలంగాణ వీణ అక్టోబర్ 14 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండలం లోని బోస్రాగ్రామం లో ప్రతి విజయ దశమికి నాగ్‌పూర్‌లో లక్షల మంది బౌద్ధులు సమావేశమవుతుంటారు. ఈ సందర్భంగా గ్రామంలోప్రతి విజయదశమి నాడు గౌతమ బుద్ధుని విగ్రహాన్ని మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ఫోటోలతో పూలమాల వేసి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి సొంటకే గజానంద్ పాల్గొన్నారు.భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ అందరికీ తెలుసు. భారత సమాజంలోని కులవ్యవస్థ కారణంగా శతాబ్దాలపాటు అణగారిన దళిత వర్గాల్లో చైతన్యం నింపిన నాయకునిగానూ ఆయన పరిచయమే. ఇంతటి విప్లవాన్ని ఒంటి చేత్తో నడిపించినందుకు ఆయనను “మహా మానవ్ “ అని ప్రజానీకం ఆప్యాయంగా పిలుచుకుంటుంది.సరళమైన భాషలో గౌతమ బుద్ధుడి మార్గాన్ని, బోధనలను ప్రజలకు వివరించాలని అంబేద్కర్ ప్రయత్నించారు అని మాజీ ఎంపీటీసీ సొంటకే గజానంద్ అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు టి భీమ్ రావు. జి గౌతమ్. గాడేకర్ పరశు రాం. ఎస్. అనిల్. జి నవీన్. జి రాజ్ రతన్. బోస్ర అంబేద్కర్ యూత్ మరియు. మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర ధరలు

## ప్రజాపంపిణీ ద్వారా 16 రకాల సరకులు అందించాలి

## ప్రభుత్వానికి సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్

**విజయవాడ,అక్టోబర్11(తెలంగాణ వీణ):**

పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల భారాన్ని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టాలని, ప్రజాపంపిణీ ద్వారా 16 రకాల సరకులు అందించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాన్ని విడుదల చేసింది. సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన విజయవాడలో జరిగాయి. ఈ సమావేశానికి పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, ఎం.ఎ.బేబి, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరయ్యారు. అతివృష్టి, అనావృష్టి మరియు ప్రభుత్వం సకాలంలో సరైన చర్యలు చేపట్టకపోవటం వల్ల నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరిగి సామాన్య ప్రజల జీవన విధానంపై భారీ ప్రభావం పడింది. ఒకపక్క నిరుద్యోగ సమస్య, వ్యవసాయ సంక్షోభం, గ్రామిణ ప్రాంతాల్లో పనులు లేక ఉపాధి అవకాశాలు తగ్గడం వీటన్నిటి కారణంగా ప్రజల కొనుగోలు శక్తి భారీగా పడిపోయింది. ఈ నేపథ్యంలో ధరల ప్రభావం ప్రజలను కోలుకోలేని దెబ్బతీసింది. రాష్ట్రంలో ఆహార ధాన్యాలు సమృద్ధిగా ఉన్నప్పటికీ బియ్యం,తదితర వస్తువుల ధరలు రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేనంతగా పెరిగాయి. పేద ప్రజల ఆదాయం మొత్తం ఆహార ధాన్యాలకే ఖర్చు చేయాల్సి వస్తుంది. వీటి పర్యవసానంగా భారం పేద ప్రజల విద్య, వైద్యంపై కూడా పడుతుంది. త ఎన్నికల ముందు బిజెపి ప్రభుత్వం ధరలు అదుపు చేస్తామని, ఉచితంగా ఆహార ధాన్యాలు అందిస్తామని ఇచ్చిన హామీకి విరుద్ధంగా గత బ్జడెట్‌లో ఆహార భద్రతకు భారీగా నిధులు తగ్గించింది. ఈ కారణంగా ఎఫ్‌సిఐ పాత్రను తగ్గించింది. ఒకపక్క గోదాముల్లో ధాన్యం ముక్కిపోతున్నా పేదలకివ్వడానికి బిజెపి ప్రభుత్వం అంగీకరించడం లేదు. పేదలెవ్వరూ ఆకలితో నిద్ర పోకూడదు అన్న సుప్రీం కోర్టు తీర్పును కూడా ఎన్డీయే ప్రభుత్వం అమలు చేయడం లేదు. బహిరంగ మార్కెట్‌ను ప్రైవేటు వ్యక్తులకు స్వేచ్ఛ నివ్వడం వల్ల కృత్రిమ కొరతను సృష్టించి భారీగా ధరల పెంపుకు పరోక్షంగానే కేంద్ర ప్రభుత్వం కారణం అవుతుంది. ఒక పక్క బహిరంగ మార్కెట్‌ను కార్పొరేట్‌లకు కట్టబెడుతూ ప్రజలను నమ్మించడానికి ఈ ఏడాది చివరి వరకూ ఉచితంగా బియ్యం అందిస్తామని కపట నాటకం ఆడుతోంది. దీనిని ఆధారం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడి బియ్యం ఆపేసి, కేవలం రేషన్ కార్డుకు 20 కిలోలు ఇస్తున్నారు. ఇందులో కూడా బియ్యం మినహా పప్పు, నూనె, పంచదార మొత్తం ఇవ్వడం లేదు. అదే కేరళ రాష్ట్రంలో నేటికీ ప్రజాపంపిణీ ద్వారా ఆహార ధాన్యాలు అందించడంలో దేశంలోనే ఆదర్శంగా ఉంది. తంలో ధరలను అదుపు చేయడానికి బ్లాక్ మార్కెట్‌ను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసేది. నేడు తెలుగుదేశం ప్రభుత్వం అటువంటి కృషి చేయడంలేదు. ప్రజాపంపిణీ ద్వారా కందిపప్పు, నూనె, పంచదార, తృణధాన్యాలు ఇవ్వడం ఆపేసింది. నేపద్యంలో దారిద్యం÷-ర, నిరుద్యోగం, పేదరికం నేటికి 70శాతం ఉన్న మనలాంటి దేశంలో ఆహార ధాన్యాలు ఉచితంగా అందించడం ప్రభుత్వాల బాధ్యత. కాబట్టి అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్న నిత్యావసరాల ధరలు అదుపు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకోవాలి. ధరలస్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయాలి. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి. ప్రజాపంపిణీ ద్వారా అన్ని రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) డిమాండ్ చేసింది.

# టిడిపి కార్యాలయం పై దాడి కేసు సిఐడికి అప్పగింత

**అమరావతి,అక్టోబరు 14(తెలంగాణ వీణ):**

వైసీపీ ఫైర్ బ్రాండ్లలో వల్లభనేని వంశీ ఒకరు. మొన్నటి వరకు తెలుగుదేశం పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తూ.. అదే పార్టీ అధినేత చంద్రబాబుకు చుక్కలు చూపించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో చంద్రబాబుపై వ్యక్తిగత విమర్శలు చేసిన సందర్భాలు ఉన్నాయి. నిండు శాసనసభలో ఆయనను అవమానించారు కూడా. ఏకంగా చంద్రబాబు సతీమణి పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దారుణంగా అవమానించారు. జూనియర్ ఎన్టీఆర్ సిఫారసులతో 2014లో ఎమ్మెల్యేగా పోటీ చేశారు వల్లభనేని వంశీ. టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గన్నవరం నుంచి విజయం సాధించారు. అయితే 2014 నుంచి 2019 వరకు తన విధేయతను ప్రదర్శించుకుంటూ వచ్చారు. తన స్నేహితుడు కొడాలి నాని ఒత్తిడి చేసినా తెలుగుదేశం పార్టీలోనే కొనసాగారు. 2019 ఎన్నికల్లో సైతం టిడిపి అభ్యర్థిగానే పోటీ చేసి గెలిచారు. అయితే రాష్ట్రంలో వైసిపి అధికారం లోకి రావడంతో ఆయన స్వరం మారింది. కొద్ది రోజులకే టిడిపిని విభేదించి వైసిపి పంచన చేరారు. అది మొదలు చంద్రబాబుతో పాటు ఆయన కుమారుడు లోకేష్ ను టార్గెట్ చేసుకున్నారు. జగన్ వ్యూహాత్మకంగా వల్లభనేని వంశీని చంద్రబాబుపై ప్రయోగించారు. ఈ క్రమంలో ఆయన చంద్రబాబు కుటుంబం పై కూడా వ్యాఖ్యలు చేశారు. లోకేష్ పై నిత్యంషాకింగ్ కామెంట్స్ చేసేవారు. అయితే ఈ ఎన్నికల్లో వల్లభనేని వంశీ ఓడిపోయారు. దీంతో ఒక్కసారిగా సీన్ మారిపోయింది. వల్లభనేని వంశీ విదేశాలకు పారిపోయారని ప్రచారం సాగింది. అయితే ఆయన మాత్రం ఇక్కడే ఉంటూ కనిపించడం ప్రారంభించారు. దీంతో కూటమి ప్రభుత్వం ఆయనపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. తాజాగా గన్నవరంలో టిడిపి కార్యాలయం పై దాడి కేసును తెరపైకి తెచ్చింది. ఏకంగా ఆ కేసును సిఐడి కి అప్పగించింది. గన్నవరం నుంచి పోటీ చేసి తనపై గెలవాలని చంద్రబాబుతో పాటు లోకేష్ కు పలుమార్లు సవాల్ చేశారు వల్లభనేని వంశీ. అయితే అనూహ్యంగా చంద్రబాబుకు సరైన అభ్యర్థి దొరికారు. అప్పటివరకు వైసీపీలో కొనసాగిన యార్లగడ్డ వెంకట్రావును టిడిపిలోకి రప్పించారు. ఒక వ్యూహాత్మకంగా వ్యవహరించి.. వల్లభనేని వంశీని దారుణంగా దెబ్బ కొట్టారు. 2024 ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని వల్లభనేని వంశీ భావించారు. కానీ గన్నవరం నియోజకవర్గ ప్రజలు ఆయనను తిరస్కరించారు. అయితే నాడు చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వల్లభనేని వంశీ పై రివెంజ్ కు ఇప్పుడు సరైన ప్లాన్ చేసింది కూటమి ప్రభుత్వం. ఏకంగా ఆయన కేసును సిఐడి కి అప్పగించింది. దీంతో వల్లభనేని వంశీ చుట్టు ఉచ్చుబిగించడం ఖాయంగా తేలింది. ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత వల్లభనేని వంశీ జాడ లేకుండా పోయింది.ఆయన విదేశాలకు పారిపోయారని ప్రచారం జరిగింది. ఎన్నికల పోలింగ్ తర్వాత కూడా ఇదే తరహా టాక్ నడిచింది. ఓటమిని ముందే గమనించిన వల్లభనేని వంశీ అమెరికా పారిపోయారని.. ఇక రారా అని కూడా తెగ ప్రచారం నడిచింది. అయితే సరిగ్గా కౌంటింగ్ మొదలవుతుందనగా వల్లభనేని వంశీ ప్రత్యక్షమయ్యారు. ఓటమి తర్వాత ఎవరికి కనిపించకుండా పోయారు. ఈ క్రమంలోనే నాడు టిడిపి కార్యాలయం పై దాడి కేసు బయటకు వచ్చింది. ఆయన కోసం ఏపీ పోలీసులు హైదరాబాద్ ను జల్లెడ పట్టారని కూడా అప్పట్లో ఒక రకమైన ప్రచారం నడిచింది. అయితే ఇప్పుడు ఆ కేసును ఏకంగా సిఐడి కి అప్పగించడం.. వల్లభనేని వంశీ కోసమేనని విశ్లేషణలు ప్రారంభమయ్యాయి. అప్పటి నోటి దూలకు.. ఇప్పుడు వంశీ మూల్యం చెల్లించుకునే సమయం ఆసన్నమైందన్న టాక్ నడుస్తోంది.

# ఏపీకి కేంద్రం మరో భారీ శుభవార్త


## గ్రామీణ ప్రాంత అభివృద్ధికి కేంద్రం భారీ నిధుల విడుదల

**అమరావతి,అక్టోబరు 14(తెలంగాణ వీణ):**

ఏపీకి కేంద్రం మరో భారీ శుభవార్త చెప్పింది. సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన రిజల్ట్ కేంద్రం కేటాయింపుల్లో కనిపిస్తోంది. తాజాగా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత అభివృద్ధి కోసం కేంద్రం భారీ నిధులను విడుదల చేసింది. మొత్తం రూ. 988.773 కోట్లు రాష్ట్రంలోని పంచాయతీలకు అందించాయి. ఈ నిధులు 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ద్వారా విడుదల చేయబడ్డాయి. అన్‌టైడ్ గ్రాంట్ కింద రూ. 395.5091 కోట్లు, టైడ్ గ్రాంట్ కింద రూ. 593.2639 కోట్ల నిధులకు కేంద్రం ఏపీకి కేటాయించింది. ఈ నిధులు రాష్ట్రంలోని 9 జెడ్పీలు, 615 మండల పంచాయతీలు, 12,853 గ్రామ పంచాయతీలకు వర్తిస్తాయి. అన్‌టైడ్ గ్రాంట్ వినియోగం: ఈ నిధులను స్థానిక అవసరాల కోసం వినియోగించుకోవచ్చు. కానీ జీతాలు లేదా పరిపాలన ఖర్చుల కోసం వినియోగించరాదు. వ్యవసాయం, గ్రామీణ గృహనిర్మాణం, పారిశుద్ధ్యం, విద్య వంటి అంశాల కోసం ఈ నిధులను వాడుకోవచ్చు. టైడ్ గ్రాంట్ వినియోగం: ఈ నిధులను నీటి యాజమాన్యం, వాననీటి సంరక్షణ, పారిశుద్ధ్యం, మురికినీటి రీసైక్లింగ్ వంటి మౌలిక సదుపాయాల కోసం వినియోగించాలి. ఇదిలా ఉంటే, ఏపీ ప్రభుత్వం పల్లెపండగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల అభివృద్ధికి పెద్ద ఎత్తున కార్యక్రమాలను ప్రారంభిస్తోంది. రూ. 4,500 కోట్ల నిధులతో 30,000 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ కృష్ణా జిల్లా కంకిపాడులో పాల్గొననున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పల్లెపండగ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ నెల 20వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయి. గ్రామాల్లో రోడ్లు, వాననీటి సంరక్షణ కందకాలు, గోకులాలు వంటి మౌలిక వసతుల పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఇక రోడ్ల నిర్మాణానికి కావలసిన సిమెంట్‌ను స్థానిక మార్కెట్ల నుంచి రూ. 270 చొప్పున కొనుగోలు చేయాలని నిర్ణయించారు.

# అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్..

పెట్టుబడుల విషయంలో ఫ్రెండ్లీ గవర్నమెంట్‌గా నిలవాలి
నూతన పాలసీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ తీసుకువస్తాం
ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలు తెస్తాం
మొదటి 200 కంపెనీలకు అదనపు ప్రోత్సాహకాలు
డ్రాఫ్ట్ పాలసీలో ప్రోత్సాహకాలకు ప్రతిపాదనలు
సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం
అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



**అమరావతి,అక్టోబరు 14(తెలంగాణ వీణ):**

సచివాలయంలో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ డ్రాఫ్ట్ పాలసీలపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. నూతన పాలసీతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు సీఎం చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సమగ్ర మార్పులతో 7-8 శాఖల్లో నూతన పాలసీలకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. మూడు నెలలుగా కొత్త పాలసీలపై అధికారులు సమగ్ర కసరత్తు చేశారు. ముఖ్యమంత్రి సూచనలు, పరిశ్రమ వర్గాల అభిప్రాయాలు, ఉత్తమ ఫలితాలు ఇచ్చిన ఇతర రాష్ట్రాల విధానాల ఆధారంగా వివిధ డ్రాఫ్ట్ పాలసీలను అధికారులు రూపొందించారు. ఎంప్లాయిమెంట్ ఫస్ట్ ( ఉద్యోగ కల్పన ప్రథమ లక్ష్యం) అనేదే ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. పారిశ్రామిక వేత్తలను, పెట్టుబడుదారులను ఆకర్షించి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మార్గం సుగమం చేసేలా నూతన పాలసీలు తీసుకురానున్నట్లు తెలిసింది. ప్రతి పాలసీ తయారీలో తన అనుభవాలు, ఆలోచనలు పంచుకున్న ముఖ్యమంత్రి.. ఏ రాష్ట్రంతో పోల్చుకున్నా ఏపీ పారిశ్రామిక విధానం అత్యుత్తమంగా ఉండాలన్నారు.పారిశ్రామిక వేత్తలకు పెట్టుబడులు పెట్టే విషయంలో ఫ్రెండ్లీ గవర్నమెంట్‌గా నిలవాలన్నారు. వచ్చే క్యాబినెట్ ముందుకు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ నూతన పాలసీ, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలు తెచ్చేందుకు నిర్ణయించారు. పాలసీ అమల్లోకి వచ్చిన వెంటనే పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన వారికి అదనంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. కన్సెంట్ ఆఫ్ ఎస్టాబ్లిష్ మెంట్, డేట్ ఆఫ్ కమర్షియల్ ప్రొడక్షన్ ఇచ్చిన మొదటి 200 కంపెనీలకు అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చేలా డ్రాఫ్ట్ పాలసీలో ప్రతిపాదనలు చేయాలన్నారు. ఎక్కువ ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు అడిషనల్‌గా 10 శాతం ప్రోత్సాహకం ఇచ్చేలా ఇండస్ట్రియల్ పాలసీ తీసుకురావాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్క్రో అకౌంట్ ద్వారా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంలో ఆలోచనలు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. తద్వారా ఆయా సంస్థలకు జాప్యం లేకుండా ఎస్క్రో అకౌంట్ ద్వారా ఇన్సెంటివ్స్ దక్కుతాయని%ొ%ఇది పారిశ్రామిక ప్రగతికి, ఉద్యోగ కల్పనకు దోహదం చేస్తుందన్నారు. త్వరితగతిన ఉపాధి, ఉద్యోగాల కల్పనకు ఇలాంటి కీలక నిర్ణయాలు దోహదం చేస్తాయన్నారు. ఈ విషయంలో సాధ్యాసాధ్యాలను, విధి విధానాలను సమగ్రంగా స్టడీ చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. ఒక కుటుంబం.. ఒక పారిశ్రామిక వేత్త అనే కాన్సెప్ట్‌తో ఎంఎస్ఎంఈ పాలసీ ఉండాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పేరుతో పారిశ్రామిక రంగ అభివృద్ధికి ప్రత్యేక హబ్ తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నారు. స్కిల్స్ డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్, స్టార్టప్స్, ఫెసిలిటేషన్ కేంద్రంగా అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలోని 5 ప్రాంతాల్లో హబ్‌కు అనుబంధంగా సెంటర్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్కో సెంటర్‌కు ఒక్కో మల్టీనేషనల్ కంపెనీ మెంటార్‌గా ఉండేలా ప్రతిపాదనలు చేయాలన్నారు. ఆక్వా, ఫౌల్ట్రీ రంగంలో వచ్చిన విధంగా ఫుడ్ ప్రాసెసింగ్‌లో ఫలితాలు వచ్చే విధానాలపై చర్చించారు. ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా వ్యాపారవేత్తలకు అదనంగా 5 శాతం ఇన్సెన్టివ్ వచ్చేలా ప్రతిపాదనలు చేయాలన్నారు. ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్స్ పాలసీపైనా చర్చించారు. మరింత కసరత్తు తరువాత క్యాబినెట్ ముందుకు ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీ రావాలన్నారు. ఈ సమీక్షకు మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, టీజీ భరత్, అధికారులు హాజరయ్యారు.

# నగర ట్రాఫిక్ కష్టాలకు చెక్ పడేనా?

## రోజురోజుకు పెరుగుతున్న వాహనాలు- ట్రాఫిక్ రూల్స్ పాటించని వాహనదారులు

హైదరాబాద్,అక్టోబరు 14(తెలంగాణ వీణ):

హైదరాబాద్ నగరం విస్తరించడంతో పాటు, శివారు గ్రామాలు అన్నీ నగరంలో కలసిపోతున్నాయి. దీనికితోడు గ్రామాల్లో ఉపాధి లేక ప్రజలు బతుకుదెరువు కోసం పట్టణాలకు వలస వస్తున్నారు. దీనికితోడు టూ వీలర్, కార్లు తప్పనిసరిగా కొనుగోలు చేస్తున్నారు. వీటి ఉపయోగం పెరుగుతోంది. కరోనా తరవాత సొంత వాహనాల్లో వెళ్లడం అలవాటు చేసుకున్నారు. మెట్రో అందుబాటులో

కి వచ్చినా ట్రాఫిక్ కష్టాలకు చెక్ పడడం లేదు. మరోవైపు హైదరాబాద్ నగరం విస్తరించడంతో పాటు, అందుకు మించి అన్నట్లుగా నిత్యం ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయి. నగర రోడ్లపై ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. ఓ గంటలో గమ్యం చేరుకుంటామన్న భరోసా కలగడం లేదు. పెరుగుతున్న జనాభా, వాహనాల సంఖ్యతో ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయలేక పోతున్నారు. దీనికితోడు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ విషయంలో పోలీసులు అలసత్వం కూడా తోడవుతోంది. దీంతో నిత్యం నగర జీవనం దుర్భరంగా మారుతోంది. అంబులెన్సులు కూడా పరుగెత్తలేని పరిస్థితి ఏర్పడింది. శని,ఆదివారాల్లో కదూఅ ట్రాఫిక్ తగ్గడం లేదు. మెహదీపట్నం నుంచి ఐటి కారిడార్‌కు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితులు ఉన్నాయి. వేలాది ఐటీ కంపెనీలు.. రోజుకు సుమారు 15,20 లక్షల మంది వాహనదారులు రాకపోకలు సాగించే అత్యధిక రద్దీ ప్రాంతం.. కావడంతో ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ కష్టాలకు కొదువ లేదు. దీనికి చెక్ పెట్టడానికి సైబరాబాద్ పోలీసులు అనేక కార్యక్రమాలను చేపడుతు న్నారు. తాజాగా ఐటీ కంపెనీలు ఎక్కువగా ఉన్న, అత్యధికంగా వాహనాల రాకపోకలు సాగించే ముఖ్యమైన జంక్షన్‌ల వద్ద సిగ్నల్ ఫ్రీ, ట్రాఫిక్ ఫ్రీ జంక్షన్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పుడున్న రోడ్లను విస్తరించి, ప్రత్యేకంగా ఫ్రీ లెఫ్ట్ వెల్లడానికి సరిపడా రోడ్లను విస్తరిస్తున్నారు. గచ్చిబౌలి ఐటీ జంక్షన్ వద్ద గచ్చిబౌలి పీఎస్ ఎంట్రెన్స్ నుంచి పోలీస్‌స్టేషన్‌లో పార్కింగ్ స్థలాన్ని తొలగించి ఐఐటీ జంక్షన్ వరకు అతిపెద్ద రోడ్డుగా విస్తరిస్తున్నారు. దాంతో సైబరాబాద్ సీపీ కార్యాలయం, ఓఆర్ఆర్ నుంచి గచ్చిబౌలి, ÷నాన్షియల్ డిస్టిక్ట్‌కు వెళ్లేవారు ఐఐటీ జంక్షన్ వద్ద సిగ్నల్ కోసం ఆగాల్సిన అవసరం లేకుండా ప్రత్యేక రోడ్డును నిర్మిస్తున్నారు. అంతేకాకుండా హెచ్‌సీయూ నుంచి వచ్చే ట్రాఫిక్ ఐఐటీ జంక్షన్ వద్ద ఆగకుండా లెఫ్ట్‌వెళ్లేవారు, నేరుగా వెళ్లేవారు సిగ్నల్ కోసం ఆగకుండా, జంక్షన్ వద్ద వాహనాలు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా ÷నాన్షియల్ డిస్టిక్ట్ నుంచి రాయదుర్గం వైపు వెళ్లాలనుకునేవారు. ఐఐటీ వద్ద లెఫ్ట్ తీసుకొని, స్టేడియం వద్ద యూటర్న్ తీసుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా రాయదుర్గం నుంచి షేక్‌పేట ÷÷-లవోవర్ వరకు, ఐకియా నుంచి హైటెక్‌సిటీ వరకు అక్కడి నుంచి మాదాపూర్ యశోద ఆస్పత్రి వరకు సిగ్నల్ ఫ్రీ, ట్రాఫిక్ ఫ్రీ జంక్షన్‌లు అందించడానికి జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నారు. బయోడైవర్సిటీ వద్ద సిగ్నల్ ఫ్రీ జంక్షన్ ఏర్పాటు చేసి ఎలా సక్సెస్ అయ్యారో ముఖ్యమైన జంక్షన్‌ల వద్ద అదే పద్ధతి కొనసాగించడానికి పోలీసులు కసరత్తు చేస్తున్నారు. మరో 20 రోజుల్లో సిగ్నల్ ఫ్రీ, ట్రాఫిక్ ఫ్రీ జంక్షన్‌లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ నియంత్రణ, క్రమబద్ధీకరణ కు ఇప్పటికే హైరైజ్ కెమెరాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఎక్కడ ఏ చిన్న ట్రాఫిక్ జామ్ ఏర్పడినా, వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వెంటనే ట్రాఫిక్ పోలీసులకు తెలిసేలా కెమెరాలను సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పబ్లిక్ సేఫ్టీ ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్ సెంటర్ (పీఎస్ ఐవోసీ)కి అనుసంధానం చేశారు. అక్కడి నుంచి సిబ్బంది ట్రాఫిక్‌ను మానిటరింగ్ చేస్తారు. ట్రాఫిక్ జాయింట్ సీపీ సైతం పరిస్థితిని సమీక్షించేలా ఆయన కార్యాలయానికి కనెక్ట్ చేశారు. ఇటీవల భారీ వర్షాలు వచ్చినప్పుడు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టి సక్సెస్ అయ్యారు. ఇప్పుడు సిగ్నల్ ఫ్రీ జంక్షన్‌ల ఏర్పాటు సైతం సత్ఫలితాలు ఇస్తాయని, ఎన్నాళ్లుగానో ఉన్న ఐటీ కారిడార్ ట్రాఫిక్ కష్టాలు తీరిపోతాయని సైబరాబాద్ ట్రాఫిక్ ఉన్నతాధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇకపోతే నగరంలోని కేబీఆర్ పార్క్ చుట్టూరా సిగ్నల్ ఫ్రీ ప్రయాణాలు సాగేలా అండర్‌పాస్‌లను ప్రభుత్వం అందు బాటులోకి తీసుకొస్తున్నది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45 వైపు నుంచి కేబీఆర్ పార్కు ప్రధాన గేటు వైపు 740 మీటర్ల మేర అతిపెద్ద భూగర్భ మార్గం నిర్మించనున్నారు. దీంతో ఐటీ కారిడార్, ఫిల్మ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలు జూబ్లీ చెక్‌పోస్ట్ కంటే ముందు ఉండే అండర్‌పాస్ నుంచి సిగ్నల్ చిక్కులు లేకుండా రాకపోకలు సాగించే వెసులుబాటు కలగనుంది. మూడు లేన్లుగా అండర్ పాస్ నిర్మాణానికి రూపకల్పన చేశారు. అలాగే సిగ్నల్ చిక్కులు లేకుండా జంక్షన్ల వారీగా బహుళ మార్గాలను అందుబాటులోకి తీసుకు వస్తున్నారు. వంతెనలు, అండర్‌పాస్‌ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించారు. జూబ్లీ చెక్‌పోస్ట్ వద్ద మాత్రం రెండో లెవల్‌లో ఓ వంతెన ప్రతిపాదించారు. కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ చౌరస్తా వద్ద రూ.192 కోట్లతో రెండు అండర్‌పాస్‌లు, ఓ వంతెన ప్రతిపాదించారు. యూసుఫ్‌గూడ వైపు నుంచి వచ్చే వాహనాలు మూడు లేన్ల వంతెన నుంచి జూబ్లీచెక్‌పోస్ట్ వైపు వెళ్లనున్నాయి. జూబ్లీచెక్‌పోస్ట్ నుంచి వచ్చే వాహనాలు ఫ్రీ లెఫ్ట్ ద్వారా యూసుఫ్‌గూడ వైపు, కేన్సర్ ఆస్పత్రి వైపు వెళ్లాల్సిన వాహనాలు అండర్‌పాస్ వినియోగించాల్సి ఉంటుంది. జూబ్లీచెక్‌పోస్ట్ వద్ద రెండు వంతెనలు, ఓ అండర్‌పాస్ నిర్మించ నున్నారు. ఇందుకు రూ.229 కోట్లు అవసరమని అంచనా వేశారు. కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ వైపు నుంచి జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ ?36 (పెద్దమ్మ గుడి వైపు) మూడు లేన్ల చొప్పున రెండు వైపులా వాహనాలు రాకపోకలు సాగించేందుకు ఆరు లేన్ల వంతెన అందుబాటులోకి రానుంది. రోడ్ నెంబర్?45 వైపు నుంచి కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ వైపు వెళ్లేందుకు మూడు లేన్ల అండర్‌పాస్, యూసుఫ్‌గూడ వైపు వాహనాల కోసం మరో అండర్‌పాస్ ప్రతిపాదించారు. కేన్సర్ ఆస్పత్రి చౌరస్తా వద్ద ఓ అండర్‌పాస్, ఓ వంతెనను రూ.83 కోట్లతో ప్రతిపాదించారు. కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ వైపు నుంచి వచ్చే వాహనాలు అండర్‌పాస్ నుంచి మహారాజ అగ్రసేన్ చౌరస్తా వైపు వెళ్తాయి. అగ్రసేన్ చౌరస్తా వైపు నుంచి వచ్చే వాహనాలు అండర్‌పాస్ నుంచి జర్నలిస్ట్ కాలనీ చౌరస్తా వైపు వెళ్లాల్సి ఉంటుంది. ఫిల్మ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనదారులు వంతెన మీదుగా మహారాజ అగ్రసేన్ జంక్షన్ వైపు వెళ్లే అవకాశం కలుగుతుంది. ఇలా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు రకరకాల ప్రయత్నాలు సాగుతున్నాయి. అయితే ఇవన్నీ ఒక ఎత్తయితే ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చేయడం మరో ఎత్తు కావాలి. టూ వీలర్స్, ఆటోలకు ప్రత్యేక లైన్లు ఉంటే తప్ప కార్లు, బస్సులు సాఫీగా ముందుకు వెళ్లలేవు.

# దుర్గామాత ఊరేగింపులో కాల్పులు..

## ఒకరు మృతి, షాపులు, వాహనాలు దగ్ధం!

## ఉత్తర్ ప్రదేశ్ భైరాచ్ జిల్లాలో ఘటన

భైరాచ్,అక్టోబర్14(తెలంగాణ వీణ):

దసరా పండుగ సందర్భంగా దుర్గామాత ఊరేగింపులో హింస చెలరేగింది. ఈ హింసలో తుపాకీ కాల్పులు జరిగి ఒక వ్యక్తి మరణించగా.. నిందితులు వాహనాలు, షాపులకు నిప్పంటించారు. ఈ ఘటన ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలలోని భైరాచ్ జిల్లాలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. భైరాచ్ జిల్లాలోని మహసీ మండలంలో ఆదివారం దసరా పండుగ ముగింపు వేడుకల్లో భాగంగా కొందరు దుర్గామాత ఊరేగింపు చేశారు. అయితే ఊరేగింపులో జోరుగా డీజె సంగీతం పెట్టారు. అలా ఊరేగింపు తీసుకెళ్లే మార్గంలో ముస్లిం జనాభా ఉన్న ప్రాంతం వచ్చింది. ఆ ప్రాంతానికి చేరుకోగానే ముస్లిం వర్గానికి చెందిన కొందరు ఊరేగింపు డీజె మ్యూజిక్ తగ్గించాలని చెప్పారు. అలా చేయడం కుదరదని ఊరేగింపు వర్గం చెప్పడంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ వాగ్వాదంతో ఇరు వర్గాల మధ్య గొడవ పెరిగి దాడులు జరిగాయి. ఇంతలో వెనుక నుంచి ఎవరో తుపాకీతో కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒక బుల్లెట్ తగిలి రామ్ గోపాల్ మిశ్రా అనే 22 ఏళ్ల ఒక వ్యక్తి మరణించగా.. కొందరికి గాయాలయ్యాయి. దీంతో గొడవలో హింస చెలరేగింది. ఇరు వర్గాలు రాళ్లు రువ్వుకున్నారు. గుర్తు తెలియని కొందరు పరిసరాల్లోని బైకులు, ఇళ్లు, షాపులకు నిప్పంటించారు.బుల్లెట్ గాయంతో పడిపోయిన రామ్ గోపాల్ మిశ్రాని ఆస్పత్రికి తరలించగా.. డాక్టర్లు అతను చనిపోయాడని ధృవీకరించారు. దీంతో అతని కుటుంబం, మిత్రులు ఆస్పత్రి బయట నిరసన చేశారు. నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ.. అప్పటి వరకు మృతదేహాన్ని తీసుకెళ్లేది లేదని ఆస్పత్రి బయటే నిరసన చేశారు. ఈ ఘటన గురించి తెలిసి జిల్లాలోని దుర్గామాత ఊరేగింపు చేసేవారందరూ నిందితులను కఠినంగా శిక్షించేంత వరకు విగ్రహాలు నిమజ్జనం చేసేది లేదని నిరసనకు దిగారు. ఈ ఘటన గురించి సమాచారం తెలుసుకున్న ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ పోలీస్ శాఖపై మండిపడ్డారు. దుర్గా మాత ఊరేగింపులో భద్రతగా ఉన్న పోలీసులు ఏం చేస్తున్నారని అడిగారు. నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు.దల

# పొన్నవోలుకు హైకోర్టులో చుక్కెదురు

అమరావతి,అక్టోబరు 14(తెలంగాణ వీణ):

మాజీ అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డికి ఏపీ హైకోర్టులో చుక్కెదురైంది. తనకు భద్రత కల్పించాలని పొన్నవోలు వేసిన పిటిషన్ను హైకోర్టు కొట్టివేసింది. తనకు ప్రాణభయం ఉందని.. భద్రత కల్పించాలని ఆయన పిటిషన్ వేశారు. సుదీర్ఘ వాదనల తర్వాత తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది. సుధాకర్ రెడ్డికి భద్రత కల్పించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడింది. దీంతో పొన్నవోలు పిటిషన్ను డిస్మిస్ చేసింది.

# తమిళనాడులో భారీ వర్షాలు

## ఈనెల 18నుంచి ఉద్యోగులకు

## వర్క్ ఫ్రం హోం

చెన్నై,అక్టోబర్14(తెలంగాణ వీణ):

ఈ నెల 18వ తేదీ నుంచి ప్రైవేట్, ఐటీ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ ఇవ్వనున్నట్లు తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది. భారీ వర్షాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. తమిళనాడు వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఇప్పటికే చెన్నై సహా 5 జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ అయింది. ఈ క్రమంలోనే వర్షాలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్.. అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. జిల్లాల్లో వర్షాలు, సహాయక చర్యలపై అధికారులను ఆరా తీశారు. ముఖ్యంగా రాజధాని చెన్నైలో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టులో విద్యాసంస్థలకు మంగళవారం నాడు సెలవు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. అలాగే రేపటి నుంచి 18వ తేదీ వరకు ప్రైవేట్, ఐటీ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ ఇవ్వాలని ఆయా సంస్థల యాజమాన్యాలకు అల్టిమేటం జారీ చేశారు.

# మంత్రాల నెపంతో వ్యక్తిపై దాడి

## పోలీసులకు ఫిర్యాదు చేసిన

## కుటుంబీకులు

కామారెడ్డి,అక్టోబర్14(తెలంగాణ వీణ):

కామారెడ్డి జిల్లాలో అనాగరిక చర్య చోటు చేసుకుంది. మూఢ నమ్మకాలు పెరిగిపోతున్నాయి. సభ్య సమాజం తలదించుకునేలా ఓ వ్యక్తి మంత్రాలు చేస్తున్నాడని ఆరోపిస్తూ దాడికి పాల్పడ్డారు. విషాదకర సంఘటన సంగారెడ్డి జిల్లా అడ్లూరులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సాయిలు అనే వ్యక్తిపై గ్రామస్తులు మంత్రాలు చేస్తున్నాడనే ఆరోపణలతో చెట్టుకు కట్టేసి కర్రలతో విచక్షణారహితంగా కొట్టారు. నెల రోజుల క్రితమే సాయిలును ఊరి నుంచి వెలివేశారు. అప్పటి నుంచి అతడు కామారెడ్డి పాతబస్టాండ్ వద్ద అద్దెకు ఉంటున్నాడు. మళ్లీ సాయిలుపై గ్రామస్తులు దాడికి పాల్పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడి కుటుంబ సభ్యులు దాడి చేసిన వారిపై దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

G9 TV తెలుగు
తెలంగాణ వీణ
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# పట్టుకుని వెళ్ళి కాల్చి చంపారు

## ఛత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌పై మావోల లేఖ విడుదల

ఖమ్మం,అక్టోబరు 14(తెలంగాణ వీణ):

ఛత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ లేఖ విడుదల చేసింది. దంతెవాడ నారాయణపూర్ ఎన్ కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు అమరులయ్యారని.. గోవాడి, బొండోస్, తుల్తులి అటవీ ప్రాంతంలో ఎన్ కౌంటర్ జరిగిందని, కార్పొరేట్ మైనింగ్ కంపెనీల కోసం పోలీసులు ఆపరేషన్ కగార్ నిర్వహించారని పేర్కొంది. అక్టోబర్ 4వ తేదీ ఉదయం 11.30 నుంచి రాత్రి 9 గంటల వరకు 11 సార్లు భద్రతా బలగాలు కాల్పులు జరిపారని.. ఎదురు కాల్పులు ల్లో 14 మంది మావోయిస్టులు అమరులు అయ్యారని, మరుసటి రోజు ఉదయం అక్టోబర్ 5న కాల్పుల్లో గాయపడ్డ 17 మందిని పట్టుకుని హత్య చేశారని పేర్కొంది. తూర్పు బస్తర్ డివిజన్ కమిటీని అంతం చేయడానికి ఫాసిస్ట్ పద్ధతిలో ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడింది. అమరవీరుల ఆశయాలను స్మరించుకుంటూ విప్లవోద్యమం ముందుకు తీసుకు వెళతామని స్పష్టం చేసింది. తూర్పు బస్తర్ డీవిజన్ కమిటీ పేరుతో మావోయిస్ట్ పార్టీ లేఖ విడుదల చేసింది. కాగా అబూజ్‌మడ్ అడవుల్లో శుక్రవారం అంటే అక్టోబర్ 4 జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతదేహాలను పోలీసులు శనివారం దంతెవాడ జిల్లా కేంద్రానికి తరలించారు. అక్కడ బస్తార్ ఐజీ పి. సుందర్‌రాజన్ ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. మృతి చెందిన మావోయిస్టులో 13 మంది మహిళలు ఉన్నారని వెల్లడించారు. మృతులంతా ఇంద్రావతి ఏరియా కమిటీ పీఎల్‌జీఏ 6 బెటాలియన్ సభ్యులని తెలిపారు. మృతుల్లో ఇప్పటివరకు 15 మందిని పోలీసులు గుర్తించారు. వీరిపై రూ.1.30 కోట్లు రివార్డు ఉందని ఐజీ తెలిపారు. ఇంకా 16మంది మావోయిస్టులను గుర్తించాల్సి ఉందన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశంలో మావోయిస్టులకు చెందిన 30 తుపాకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అబూజ్‌మడ్ అడవుల్లో సుమారు 50 నుంచి 70 మంది మావోయిస్టులు సమావేశమైనట్లు సమాచారం రావడంతో ఎస్టీఎఫ్, బీఎస్ఎఫ్, బీఆర్‌జీ బలగాలు అడవుల్లో గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నేందూరు, తూలితూలి అడవుల్లోకి జవాన్లు చేరుకోగానే మావోయిస్టులు కాల్పులు ప్రారంభించారని, ప్రతిగా బలగాలు ఎదురు కాల్పులు నిర్వహించినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కాల్పులు జరిగాయన్నారు. క్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31మంది మావోయిస్టులు మృతి చెందినట్లు తెలిపారు. ఎన్‌కౌంటర్ ప్రాంతంలో ఒక ఐఎంజీ మిషన్‌గన్, 4 ఏకే 47గన్స్, ఇతర తుపాకులు, బులెట్లు, బీజీయల్స్, పేలుడు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు ఐజీ తెలిపారు. దండకారణ్య కమిటీ సభ్యురాలు నీతి అలియాస్ ఉర్మిళపై రూ.21లక్షల రివార్డు ఉందని ఐజీ తెలిపారు. ఇప్పటికి గుర్తించిన వారిలో తెలంగాణ రాష్ట్రాని చెందిన వారు ఎవరూ లేరని, మిగతా వారి గుర్తించి వారి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అప్పగిస్తామని వెల్లడించారు.

# ఉక్కిరిబిక్కిరిచేస్తున్న వైవిధ్య వాతావరణం

- గ్లోబల్ వార్మింగ్, క్యుములోనింబస్ మేఘాల ప్రభావం
- అప్పడే ఎండ..అప్పడే వానల పరిస్థితి
- అడపాదడపా తప్పని కరెంట్ కోతలు




హైదరాబాద్,అక్టోబరు 14(తెలంగాణ వీణ):

అక్టోబర్ నెలలో సాధారణంగా చలి ఉండాలి. కానీ ఇప్పుడు భిన్నమైన వాతావరణంతో ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు. ఉక్కపోతలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఉదయం ఎండలు దంచేస్తుంటే.. సాయంత్రం అడపాదడపా వర్షం కురుస్తుంది. ఆ వెంటనే చలి తీవ్రత ఉంటుంది. ఇక రాత్రి ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవు తున్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా విరుద్ధమైన వాతావరణంతో ప్రజలు సతమతమవుతున్నారు. ఇలాంటి వాతావరణం గతంలో ఎన్నడూ చూడలేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఉదయం 7 నుంచే సూర్యుడు తన ప్రతాపం చూపుతున్నాడు. సాయంత్రం 5 వరకు ఎండ తీవ్రత ఉంటున్నది. ఎండ తీవ్రతతోపాటు ఉకపోత అధికంగా ఉంటుంది. ఈ వేడికి వృద్ధులు, చిన్న పిల్లలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా.. ఇలాంటి వాతావరణం గత వారం రోజులుగా ఉంటున్నది. 20 నిమిషాలు బయట తిరిగితేనే.. త్వరగా డీహైడ్రేషన్‌కు గురై.. తొందరగా అలిసిపోతున్నారు. పట్టణాలతో పోలిస్తే గ్రామాల్లో ఈ పరిస్థితులు అధికంగా ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో గరిష్ఠ పగటి ఉష్ణోగ్రతలు 36 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి.ఈ వేడి కారణంగా తాము పని చేసుకోలేకపోతున్నట్టు రైతులు వాపోతున్నారు. పంటలు చేతికొచ్చే సమయం కావడంతో ఇబ్బంది పడుతున్నారు. రాత్రంతా ఫ్యాన్లు, ఏసీలు తిరుగుతున్నా ఉకపోత నుంచి ఉపశమనం లభించడం లేదని ప్రజలు వాపోతున్నారు. గ్లోబల్‌వార్మింగ్‌కు తోడు క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో ఈ వైవిధ్యమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు అంటున్నారు. దీనికితోడు కరెంట్ కోతలు పెరిగాయి. గతంతో పోలిస్తే కరెంట్ కట్స్ నిత్యం కనిపిస్తున్నాయి. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా మాత్రం సాగడం లేదు. ఎసిలు, ఫ్యాన్లు లేకుండా గడపలేని పరిస్థితి వచ్చింది. కరెంట్ ఛార్జీలు కూడా పెరుగుతున్నాయి. విద్యుత్ విని యోగం కూడా పెరిగిందని అధికారులు కూడా అంచావేస్తున్నారు.



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
15 మంగళవారం, అక్టోబర్ 2024






# సినిమా



## కెరీర్ ప్రారంభంలో అనేక ఒడిదుడుకులు

### ప్రభాస్ మూవీలో నా బదులు కాజల్ ఎంపిక

### అలనాటి విషయాలను పంచుకున్న నటి రకుల్

ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి గుర్తింపు తెచ్చుకున్నారు నటి రకుల్ ప్రీత్ సింగ్. తన కెరీర్ ప్రారంభంలో ఎన్నో అవకాశాలు కోల్పోయానని చెప్పిన రకుల్.. గతంలో ప్రభాస్ సినిమా నుంచి తనను తొలగించడం గురించి మరోసారి మాట్లాడారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రభాస్ సినిమాలో తన స్థానంలో కాజల్‌ను తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రభాస్ సరసన ఓ సినిమాలో నాకు అవకాశం వచ్చింది. ఒక షెడ్యూల్‌ను కూడా చిత్రీకరించారు. అప్పుడు నేను దిల్లీలో చదువుకుంటున్నా. దీంతో షెడ్యూల్ పూర్తి కాగానే తిరిగి దిల్లీ వెళ్లిపోయా. అక్కడికి వెళ్లాక రెండో షెడ్యూల్ కోసం ఎన్ని రోజులైనా ఫోన్ రాలేదు. నా స్థానంలో కాజల్‌ను తీసుకున్నట్లు తర్వాత తెలిసింది. నాకు కనీస సమాచారం ఇవ్వకుండా ఆ సినిమా నుంచి తొలగించేశారు. అప్పటికే ప్రభాస్– కాజల్‌ల కాంబినేషన్‌లో ఓ సినిమా వచ్చి మంచి విజయం సాధించింది. దీంతో మరోసారి ఆ జోడి రిపీట్ అయితే బాగుంటుందని భావించిన చిత్రబృందం నన్ను తొలగించి తనను తీసుకుంది. సినిమా అనేది ఓ వ్యాపారం.. ఇందులో కొత్తగా పరిశ్రమకు వచ్చిన అమ్మాయిలకు ఇలా జరగడం సహజమే. నాకు ఎన్నోసార్లు ఇలా జరిగింది. ఒక అవకాశం పోయినా.. దానికి మించింది మన కోసం ఎదురుచూస్తుంటుందని నేను భావిస్తా అని రకుల్ చెప్పారు. గతంలోనూ రకుల్ నెపోటిజం కారణంగా తనకు అవకాశాలు రాలేదని వెల్లడించారు. సినిమా ఛాన్స్‌లు కోల్పోవడం జీవితంలో ఓ భాగం. నాకు దక్కని వాటి గురించి ఆలోచించి సమయం వృథా చేసుకోను. ఏం చేస్తే నేను వ్యక్తిగతంగా ఎదుగుతానో దానిపై శ్రద్ధ పెడతాను. ఒక స్టార్ కిడ్‌కు లభించినంత సులభంగా మిగతా వారికి ఛాన్స్‌లు రావు. అదంతా వారి తల్లిదండ్రుల కష్టం అని రకుల్ వివరించారు. ప్రస్తుతం అజయ్‌దేవగణ్ జంటగా రకుల్‌ప్రీత్ సింగ్ 'దే దే ప్యార్ దే 2'లో నటిస్తున్నారు. విజయవంతమైన 'దే దే ప్యార్ దే'కి కొనసాగింపుగా అన్షుల్ శర్మ దీన్ని తెరకెక్కిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చిలో ఇది విడుదల కానుంది.




## స్టార్ హీరో మూవీల సందడి

### దసరాతో టీజర్లు, పోస్టర్ల విడుదల

**దసరా సందర్భంగా పలు సినిమాల టీజర్‌లు విడుదలయ్యాయి. ఇందులో విశ్వంభర ముందుంటుంది.**

ఇకపోతే బాలకృష్ణ 109వ చిత్రం సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. బాబీ కొల్లి దర్శకత్వంలో... సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై తెరకెక్కుతున్న ఈ సినిమా పేరుతోపాటు, టీజర్‌ని దీపావళికి విడుదల చేయనున్నట్టు చిత్రబృందం తెలిపింది. దసరా సందర్భంగా ఓ పోస్టర్‌ని విడుదల చేశారు. అందులో బాలకృష్ణ గుర్రంపై స్వారీ చేస్తూ, రాజసంతో కనిపించారు. బాలకృష్ణ శైలి మాస్, యాక్షన్ అంశాలతో రూపొందుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బాలకృష్ణ – బోయపాటి శ్రీను మరోసారి చేతులు కలుపుతున్నారు. విజయవంతమైన ఈ కలయికలో నాలుగో చిత్రం ఈ నెల 16న ప్రారంభం కానుంది. 'సింహా', 'లెజెండ్', 'అఖండ' తర్వాత రూపొందుతున్న ఈ సినిమాని 14 రీల్స్ ప్లస్, ఎమ్.తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మాతలు. ఇకపోతే పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'హరిహర వీరమల్లు' పనులు చకచకా సాగుతున్నాయి. ఇటీవలే ఈ సినిమా చిత్రీకరణ పునః ప్రారంభమైన సంగతి తెలిసిందే. హాలీవుడ్ యాక్షన్ కొరియోగ్రాఫర్ నిక్ పావెల్ నేతృత్వంలో భారీ యుద్ధ సన్నివేశాల్ని తెరకెక్కించారు. ఈ నెల 14 నుంచి మరో షెడ్యూల్ ఆరంభం కానుంది. ఈ సినిమా కోసం పవన్‌కల్యాణ్ ఓ పాట పాడారు. ఆ పాటని త్వరలోనే విడుదల చేయనున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. దసరా సందర్భంగా ఓ కొత్త పోస్టర్‌ని విడుదల చేశారు. నవంబరు 10 నాటికి చిత్రీకరణ పూర్తి చేసుకోనున్న ఈ సినిమాలో పవన్‌కల్యాణ్ సరసన నిధి అగర్వాల్ నటిస్తున్నారు. జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఎ.దయాకర్ రావు నిర్మాత. ఎ.ఎం.రత్నం సమర్పకులు. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ సినిమాలోని తొలి భాగం మార్చి 28న తెలుగుతోపాటు, తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఇకపోతే విజయవంతమైన 'దసరా' తర్వాత ఆ కలయికలో మరో చిత్రం శనివారం మొదలైంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాని ఎస్.ఎల్.వి.సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. 'దసరా' సినిమాలోనే నానిని మాస్ అవతారంలో చూపించిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, ఈసారి మరో కొత్త రకమైన పాత్రని తీర్చిదిద్దారని, వీరోచితంగా కనిపించే ఆ పాత్ర కోసం నాని ప్రత్యేకంగా సన్నద్ధమవుతున్నారని సినీ వర్గాలు తెలిపాయి. నాని కెరీర్‌లోనే అత్యధిక వ్యయంతో రూపొందుతున్న ఈ సినిమా, 'దసరా' చిత్రం కంటే వంద రెట్లు అధికంగా ప్రభావం చూపిస్తుందని చిత్రబృందం ఓ ప్రకటనలో తెలిపింది. కథానాయకుడు రామ్ పోతినేని 22వ చిత్రం మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై తెరకెక్కనుంది. దసరా సందర్భంగా శనివారం ఈ సినిమాని అధికారికంగా ప్రకటించింది నిర్మాణ సంస్థ. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేమ్ మహేశ్‌బాబు పచ్చిగొల్ల ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలు. 'రామ్ కెరీర్‌లో ఓ మైలురాయిలా నిలిచే చిత్రమిది. ఈమధ్య కాలంలో యాక్షన్ ప్రధానమైన సినిమాల్లో ఎక్కువగా నటించిన రామ్ ఇందులో ఓ విభిన్నమైన పాత్రలో సందడి చేస్తారు. సున్నితంగా హృదయాల్ని స్పృశించే అంశాలు, భావోద్వేగాలున్న ఈ కథని దర్శకుడు తీర్చిదిద్దిన విధానం చాలా బాగుంది. త్వరలోనే చిత్రీకరణ ప్రారంభిస్తామని సినీ వర్గాలు తెలిపాయి. 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' తర్వాత సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా మరో చిత్రాన్ని నిర్మిస్తోంది. 'కోహినూర్' పేరుతో రూపొందుతున్న ఈ చిత్రానికి రవికాంత్ పేరేపు దర్శకుడు. ఇదివరకు ఆయన... సిద్ధుతో కలిసి 'కృష్ణ అండ్ హిజ్ లీల' తెరకెక్కించారు. ఈసారి కోహినూర్ వజ్రాన్ని తిరిగి తీసుకురావడం అనే అంశం ఆధారంగా సోషియో ఫాంటసీ కథతో చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. దసరా సందర్భంగా ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. అమర్‌దీప్, లిషి గణేశ్ కల్లపు జంటగా సాయివర్మ దాట్ల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'నా నిరీక్షణ'.

విర్రవీగుతున్న అరాచకానికి ముగింపు పలికే మహాయుద్ధం ఏ రూపంలో వచ్చిందో తెలియాలంటే 'విశ్వంభర' చూడాల్సిందే. చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రమిది. త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలు. కునాల్ కపూర్ ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. వశిష్ఠ దర్శకుడు. యు.వి.క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్ ఉప్పలపాటి నిర్మాతలు. విక్రమ్ రెడ్డి సమర్పకులు. ఈ సినిమా టీజర్‌ని దసరా సందర్భంగా విడుదల చేశారు. 'విశ్వాన్ని అలుముకున్న ఈ చీకటి విస్తరిస్తున్నంత మాత్రాన వెలుగు రాదని కాదు. ప్రశ్నలు పుట్టించిన కాలమే సమాధానాన్ని కూడా సృష్టిస్తుంది' అంటూ మొదలయ్యే టీజర్‌లో విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్దపీట వేశారు. సోషియో ఫాంటసీ కథతో రూపొందుతున్న చిత్రమిది. అనుకున్నట్టుగానే ఈ సినిమా విడుదలని, రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్' కోసం వాయిదా వేశారు. రామ్‌చరణ్ కథానాయకుడిగా నటించిన 'గేమ్ ఛేంజర్' సంక్రాంతి సందర్భంగా విడుదల కానుంది. ముందుగా ఈ సినిమాని క్రిస్మస్‌కు విడుదల చేయాలనుకున్న విషయం తెలిసిందే. కానీ పంపిణీదారుల కోరిక మేరకు సంక్రాంతికి వాయిదా వేస్తున్నట్టు నిర్మాత దిల్‌రాజు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ మూడేళ్లుగా నిర్మాణంలో ఉన్న భారీ బడ్జెట్ చిత్రమిది.







## కంగువా

### డబ్బింగ్‌లో ఎఐ ఉపయోగం

**నిర్మాత కేఈ జ్ఞానవేల్ ఆసక్తికర విషయం వెల్లడి**

సూర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'కంగువా' శివ దర్శకత్వంలో రూపొందుతుంది. నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా గురించి నిర్మాత కేఈ జ్ఞానవేల్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. తాజాగా ఎక్స్ వేదికగా నెటిజన్లతో ముచ్చటించిన ఆయన 'కంగువా'లో ఏఐని ఉపయోగించినట్లు చెప్పారు. 'కంగువా'ను ఏకంగా 8 భాషల్లో ఒకేసారి రిలీజ్ చేయనున్న సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన నిర్మాత ఓ విషయం పంచుకున్నారు. తమిళ వెర్షన్‌కు సూర్య డబ్బింగ్ చెప్పగా.. మిగతా భాషల్లో ఏఐ సాయంతో డబ్బింగ్ పనులు పూర్తి చేయనున్నాం. డబ్బింగ్ పనుల కోసం కోలీవుడ్‌లో ఏఐని ఉపయోగించడం ఇదే తొలిసారి. ఇటీవల విడుదలైన 'వేట్టయన్'లో అమితాబ్‌బచ్చన్ వాయిస్‌లో మార్పుల కోసం ఏఐను ఉపయోగించారు. ఇప్పుడు పూర్తిగా డబ్బింగ్ కోసం మేం దీన్ని ప్రయోగిస్తున్నాం. ఇది విజయవంతమవుతుందని భావిస్తున్నాం. ఈ చిత్రం అన్ని ప్రధాన భారతీయ భాషలతో పాటు ఇంగ్లిష్, ఫ్రెంచ్, స్పానిష్‌లలో విడుదల కానుంది. చైనీస్, జపనీస్ విడుదల తేదీలను కూడా త్వరలోనే ప్రకటిస్తాం అని నిర్మాత జ్ఞానవేల్ చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రూ.1000 కోట్ల కలెక్షన్స్ చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు నిర్మాత ఇటీవల చెప్పారు. పార్ట్ 2, పార్ట్ 3 కథలు సిద్ధంగా ఉన్నాయని.. పార్ట్ 1 విజయం ఆధారంగా వాటిని తెరకెక్కించేలా ప్లాన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సినిమా సూర్యని మరో స్థాయికి తీసుకెళు_ందని నమ్ముతున్నట్లు చెప్పారు. యాక్షన్‌తోపాటు ఎమోషన్స్‌కు ఇందులో అధిక ప్రాధాన్యం ఉందన్నారు. త్రీడీలోనూ అలరించనున్న ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. కంగ అనే ఓ పరాక్రముడి కథతో ఈ సినిమా సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇందులో సూర్య ఆరు భిన్నమైన అవతారాల్లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. దిశా పటానీ కథానాయిక. బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. జగపతి బాబు, యోగిబాబు, కోవై సరళ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## సందీప్ కిషన్ హీరోగా మజాకా

ఈ మధ్యన రవితేజ వరుస చిత్రాలు విడుదలైనా ఏదీ సరిగ్గా విజయం సాధించలేదు. 'ధమాకా' ఒక్కటే హిట్‌గా నిలిచి వంద కోట్ల క్లబ్‌లో చేరింది. దాంతో ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన నక్కిన త్రినాథరావు పై టాలీవుడ్‌లో హీరోలకు నమ్మకం పెరిగింది. ఇప్పుడు ఆయన 'మజాకా' సినిమా తీస్తున్నారు. సందీప్ కిషన్ హీరోగా నటిస్తున్నారు. ఈ సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. 'మజాకా' తరవాత నక్కిన త్రినాథరావు రవితేజతో ఓ మరో సినిమా చేయబోతున్నట్టు టాలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. అందుకు సంబంధించిన కథ కూడా సిద్ధం చేసుకొన్నట్టు సమాచారం. 'ధమా?కా' విడుదలైన వెంటనే నక్కిన త్రినాథరావుతో మరో సినిమా చేయడానికి రవితేజ ఆసక్తి చూపించారు. అయితే.. రవితేజ చేతిలో అప్పటికే చాలా సినిమాలున్నాయి. మరోవైపు నక్కిన త్రినాథరావు కూడా వేరే నిర్మాతల దగ్గర అడ్వాన్సు తీసుకొన్నారు. అందుకే రవితేజతో సినిమా కాస్త ఆలస్యమైంది. అయితే 'మజాకా' పూర్తయిన వెంటనే రవితేజతో సినిమా ఉండబోతోందని ఇన్ సైడ్ వర్గాలు నుంచి సమాచారం. 'ధమాకా' సమయంలోనే రవితేజకు మరో లైన్ చెప్పి 'ఓకే' చేయించుకొన్నాడు నక్కిన. 'మజాకా' పనులు ఓ వైపు జరుగుతున్నా, మరో రైటింగ్ టీమ్ తో రవితేజ కథపై చర్చలు జరుగుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ప్రస్తుతం రవితేజ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల రవితేజకు ఆపరేషన్ జరగడం వల్ల, ఆ సినిమా షూటింగ్‌కు కాస్త బ్రేక్ ఇచ్చారు. అయితే ఫిబ్రవరి, మార్చ్ నాటికి రవితేజ సినిమా షూటింగ్ పూర్తయ్యే అవకాశాలున్నాయి. వేసవిలో రవితేజ సినిమా విడుదల అవుతుంది. ఆ తరవాత నక్కిన సినిమా పట్టాలెక్కుతుంది. ఈలోగా నక్కిన 'మజాకా' కూడా వచ్చేస్తుంది.



GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
15 మంగళవారం, అక్టోబర్ 2024



# క్రీడలు





## కోహ్లీకి మద్దతుగా నిలిచిన గౌతమ్ గంభీర్!

న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌లో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తిరిగి పుంజుకుంటాడని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఆశాభావం వ్యక్తం చేశాడు. విరాట్ ప్రపంచ స్థాయి క్రికెటర్ అని, అరగేంట్రం చేసినప్పుడు ఉన్న పరుగుల దాహం అతడిలో ఇప్పటికీ ఉందన్నాడు. కివీస్, ఆస్ట్రేలియాలతో జరిగే సిరీస్‌ల్లో కోహ్లీ తిరిగి ఫామ్‌లోకి వస్తాడని గంభీర్ పేర్కొన్నాడు. 2024లో మూడు టెస్టులు ఆడిన విరాట్.. 50 ప్లస్ స్కోర్ సాధించలేకపోయాడు. దీంతో అతడి ఫామ్‌పై విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కోహ్లీకి గౌతీ మద్దతుగా నిలిచాడు. తాజాగా గౌతమ్ గంభీర్ మాట్లాడుతూ%ా% 'విరాట్ కోహ్లీ పట్ల నా ఆలోచనలు స్పష్టంగా ఉన్నాయి. అతడు ప్రపంచ స్థాయి క్రికెటర్. సుదీర్ఘకాలం గొప్పగా రాణించిన ప్లేయర్. అరగేంట్రం చేసినప్పుడు ఉన్న పరుగుల దాహం.. అతడిలో ఇప్పటికీ ఉంది. శ్రీలంకపై అరగేంట్రం చేసినప్పుడు కోహ్లీతో కలిసి బ్యాటింగ్ చేయడం నాకు గుర్తింది. అతడిలో పరుగుల దాహం ఎప్పటికీ ఉంటుంది. వచ్చే సిరీస్‌ల్లో భారీగా పరుగులు సాధించాలనే ఆకలితో ఉంటాడు. అదే అతన్ని ప్రపంచ స్థాయి క్రికెటర్‌గా చేసింది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలతో జరిగే సిరీస్‌ల్లో విరాట్ తిరిగి ఫామ్‌లోకి వస్తాడు. ఒకసారి ఫామ్ అందుకుంటే స్థిరంగా రన్స్ చేయగలడని మాకు తెలుసు' అని చెప్పాడు.అక్టోబర్ 16 నుంచి న్యూజిలాండ్‌తో భారత్ మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. తొలి టెస్టు బెంగళూరులో జరగనుంది. పూణే, ముంబైలలో 2, 3 టెస్టులు జరగనున్నాయి. ఆ తర్వాత నవంబర్‌లో భారత్-ఆస్ట్రేలియాల మధ్య బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుంది. న్యూజిలాండ్‌పై విరాట్‌కు మంచి రికార్డు ఉంది. కివీస్‌తో జరిగిన 11 టెస్టుల్లో (21 ఇన్నింగ్స్‌ల్లో) 45.57 సగటుతో 866 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, మూడు అర్ధ సెంచరీలు ఉన్నాయి. విరాట్ అత్యుత్తమ స్కోరు 211.

## మేనేజ్‌మెంట్ టార్గెట్ చేసేది మాత్రం షహీన్ అఫ్రిదినే

### : పాక్ మాజీ క్రికెటర్

ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో పేలవ ప్రదర్శన చేసిన పాకిస్థాన్ స్టార్ ఆటగాడు బాబర్ అజామ్‌తో పాటు షహీన్ అఫ్రీది, నసీం షా, సర్ఫరాజ్ అహ్మద్‌లపై వేటు పడిన విషయం తెలిసిందే. ఇంగ్లాండ్‌తో మిగిలిన రెండు టెస్ట్‌ల కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ప్రకటించిన జట్టులో వీరికి చోటు దక్కలేదు. దీంతో ఈ నిర్ణయంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో పాకిస్థాన్ మాజీ ఆటగాడు బాసిత్ అలీ మాట్లాడాడు. మేనేజ్‌మెంట్ అసలు టార్గెట్ షహీన్ అఫ్రిది అని ఆరోపించాడు. 'ముల్తాన్ పిచ్ బ్యాటింగ్‌కి అనుకూలంగా ఉండేలా వారికి నచ్చినట్టు ఏర్పాటు చేశారు. బాబర్ ఫామ్‌లో లేడు కాబట్టి అలాంటి పిచ్‌లో కూడా ఔట్ అయ్యాడు.. అది అతడి దురదృష్టం. కానీ ప్రతిసారి మేనేజ్‌మెంట్ టార్గెట్ చేసేది మాత్రం షహీన్ అఫ్రిదినే. అయితే ఈ సందర్భంగా షహీన్‌కి ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. ఎవరు స్నేహితులో, ఎవరు శత్రువులో గుర్తించాలి. నవ్వుతూ మాట్లాడే వాళ్లందరూ మనవాళ్లు అవ్వరు' అంటూ చెప్పుకొచ్చాడు బాసిత్. బాబర్ అజామ్, షాహీన్ అఫ్రిది, నసీం షా.. ఈ ముగ్గురూ జట్టులోనే ఉండాలన్నాడు . 'బాబర్ అజామ్ అభిమానులు ఇప్పుడు ఏం చేస్తారో చూస్తాను. మీరు ఇప్పుడు బయటికి వచ్చి వారికి మద్దతుగా నిలవండి. మేనేజ్‌మెంట్ తప్పు చేసింది.. దాని గురించి ప్రశ్నించండి. దేశవాళీ మ్యాచ్‌లు లేనప్పుడు ఆ ముగ్గురికి విశ్రాంతి ఇవ్వడంలో అర్థం లేదు' అంటూ పిలుపునిచ్చాడు. మరోవైపు.. జట్టు నుంచి తొలిగించిన తర్వాత షహీన్ అఫ్రిది ఎక్స్ వేదికగా స్పందించాడు. రెండో టెస్ట్ ఆడనున్న పాకిస్థాన్ జట్టుకి శుభాకాంక్షలు తెలిపాడు. 'పాకిస్థాన్ జట్టుకి శు భాకాంక్షలు. మీరు బాగా ఆడాలని ఆకాంక్షిస్తున్నా. ఈ మ్యాచ్ కోసం మేమంతా ఉత్సాహంగా ఎదురు చూస్తున్నాం' అంటూ రాసుకొచ్చాడు. ఇదిలా ఉండగా, పాక్-ఇంగ్లాండ్ మధ్య రెండో టెస్ట్ మంగళవారం (అక్టోబర్ 15న) ముల్తాన్ వేదికగా జరగనుంది.

## ప్యాట్ కమ్మిన్స్ తిరిగి వన్డేల్లో రీ ఎంట్రీ

స్వదేశంలో పాకిస్తాన్‌తో జరగనున్న మూడు వన్డేల సిరీస్‌కు 14 మంది సభ్యులతో కూడిన తమ జట్టును క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. ఈ సిరీస్‌తో కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ తిరిగి వన్డేల్లో రీ ఎంట్రీ ఇచ్చాడు. వన్డే ప్రపంచ కప్ 2023 విజయం తర్వాత కమ్మిన్స్ వన్డేల్లో తొలిసారి ఆడనున్నాడు. పాట్ కమిన్స్‌తో పాటు వెటరన్ ఆల్ రౌండర్ మార్కస్ స్టోయినిస్ కూడా వన్డే జట్టులోకి తిరిగి వచ్చాడు. అయితే ఈ సిరీస్‌కు స్టార్ ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ గాయం కారణంగా దూరమయ్యాడు. మరోవైపు స్టార్ క్రికెటర్లు ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్‌కు ఈ జట్టులో చోటు దక్కలేదు. గత కొంత కాలంగా అవిరామంగా క్రికెట్ ఆడుతున్న వీరిద్దరికి సెలక్టర్లు విశ్రాంతి ఇచ్చారు. యువ ఆటగాళ్లు జాక్ ఫ్రెసర్ ముక్‌గర్క్, కూపర్ కొన్నోలీలు పాక్ సిరీస్‌కు ఎంపికయ్యారు. కాగా ఈ సిరీస్ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 సన్నహాకాల్లో భాగంగా జరగనుంది. నవంబర్ 4న మెల్‌బోర్న్ వేదికగా జరగనున్న తొలి వన్డేతో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఆ తర్వాత రెండో వన్డే నవంబర్ 8న ఆడిలైడ్‌లో రెండో వన్డే, నవంబర్ 10న పెర్త్‌లో ఆఖరి వన్డే జరగనుంది. ఆస్ట్రేలియా జట్టు: పాట్ కమిన్స్ (కెప్టెన్), సీన్ అబాట్, కూపర్ కొన్నోలీ, జేక్ ఫ్రేజర్-మెక్‌గర్క్, ఆరోన్ హార్డీ, జోష్ హేజిల్‌వుడ్, జోష్ ఇంగ్లిస్, మార్నస్ లాబుషేన్, గ్లెన్ మాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, మార్కస్ స్టోయినిష్, జంపా





## ఈ భారత జట్టు ప్రపంచంలోని ఏ జట్టునైనా ఓడించగలదు

### మాజీ వికెట్ కీపర్-బ్యాటర్ పార్థివ్ పటేల్

న్యూజిలాండ్‌తో భారత్ మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ముందు రోహిత్ శర్మ నేతృత్వంలోని జట్టు ప్రస్తుతం ప్రపంచంలోని ఏ జట్టునైనా ఓడించగలదని మాజీ వికెట్ కీపర్-బ్యాటర్ పార్థివ్ పటేల్ గట్టిగా నమ్ముతున్నాడు. న్యూజిలాండ్ భారత్‌ను ఓడించిన సమయం నుండి. 2021 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో, 2023లో భారత్ మరో ఫైనల్‌కు చేరుకుంది మరియు ప్రస్తుతం ఈ ఫార్మాట్‌లో అగ్రస్థానంలో ఉంది. బంగ్లాదేశ్‌పై 2-0తో సిరీస్ గెలిచిన తర్వాత వారు కూడా వస్తున్నారు, ముఖ్యంగా వర్షం పడిన కాన్పూర్ టెస్ట్‌లో దూకుడుగా బ్యాటింగ్ చేసి అద్భుతమైన విజయాన్ని నమోదు చేసిన తర్వాత. బంగ్లాదేశ్‌పై పిచ్‌లు ఎలా ఉన్నాయో నాకు కనిపించడం లేదు. ఇది చెన్నై మరియు కాన్పూర్‌లో ఉన్నంత సీమింగ్ కాదు, కానీ ఈ జట్టును చూస్తుంటే, భారతదేశానికి అలాంటి పిచ్‌లు లేదా టర్నర్‌లు కూడా అవసరమని నేను అనుకోను. ఈ సమయంలో ప్రపంచంలోని ఏ జట్టునైనా ఓడించడానికి ఈ భారత జట్టు సరిపోతుంది. సహజంగానే, రోహిత్ శర్మ అతను ఆడుతున్న తీరుతో కొన్ని పరుగులు సాధించాలని వారు కోరుకుంటారు మరియు అక్షర్ పటేల్‌కు అవకాశం లభించవచ్చు. న్యూజిలాండ్‌పై, మీరు సిరీస్ గెలవాలని కోరుకుంటారు మరియు ఏదో ఒక సమయంలో భారత్‌కు సవాలు ఎదురవుతుంది. అయితే న్యూజిలాండ్‌ను ఓడించే సిబ్బంది భారత్‌కు ఉందని నేను భావిస్తున్నాను, 'అని పార్థివ్ %జీఅశీజఱఅవమీు%తో అన్నారు. భారతదేశం అక్టోబర్ 16న బెంగళూరులో న్యూజిలాండ్‌తో ప్రారంభ మ్యాచ్‌ను ఆడుతుంది, ఆ తర్వాత పూణే మరియు ముంబైలలో తదుపరి రెండు మ్యాచ్‌లు ఆడుతుంది. 25 టెస్ట్ క్యాప్‌లు సాధించిన పార్థివ్, ఎడమచేతి వాటం స్పిన్ ద్వయం మిచెల్ సాన్ట్నర్ మరియు అజాజ్ పటేల్‌లకు వ్యతిరేకంగా బ్యాటర్‌లు గతంలో చేసిన పోరాటాల కారణంగా భారత్‌కు ఎదురైన సవాలు గురించి జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని భావించాడు. %ఔజ%ని దృష్టిలో ఉంచుకుని, నేను ఖచ్చితంగా భారత్ 3-0తో గెలవాలని కోరుకుంటున్నాను మరియు అది ఒక సంభావ్య ఫలితం.

## భారత్‌కు ఎన్నో అత్యుత్తమ ఆప్షన్లు ఉన్నాయి

### న్యూజిలాండ్ హెడ్‌కోచ్ గ్యారీ స్టెడ్

టీమిండియా బెంచ్ పటిష్టంగా ఉందని.. .. గాయాల వల్ల భారత జట్టుకు ఎలాంటి ఇబ్బందీ ఉండదని న్యూజిలాండ్ హెడ్‌కోచ్ గ్యారీ స్టెడ్ అన్నాడు. కీలక ఆటగాళ్లు లేకపోయినా ప్రత్యర్థి జట్టుకు గట్టి సవాలు విసరగల సత్తా రోహిత్ సేనకు ఉందని ప్రశంసించాడు. ముఖ్యంగా టెస్టుల్లో భారత్‌కు ఎన్నో అత్యుత్తమ ఆప్షన్లు ఉండటం సానుకూల అంశమని పేర్కొన్నాడు. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2023-25లో భాగంగా టీమిండియా న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌లు ఆడనుంది. ఇరుజట్ల మధ్య అక్టోబరు 16(బుధవారం) నుంచి ఈ సిరీస్ మొదలుకానుంది. ఈ నేపథ్యంలో కివీస్ ప్రధాన కోచ్ గ్యారీ స్టడ్ మీడియాతో ముచ్చటించాడు. ఈ సందర్భంగా.. "గాయాల వల్ల ఆటగాళ్లు దూరమైతే.. మిగతా జట్ల లాగా టీమిండియాకు పెద్దగా ఇబ్బంది ఉండదు. ఒక్క ఆటగాడు దూరమైతే అతడి స్థానంలో అంతే నైపుణ్యం గల మరొక ఆటగాడు వస్తాడు. టీమిండియా తగినన్ని ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా టెస్టు క్రికెట్‌లో నైపుణ్యం, అనుభవం గల ఆటగాళ్లు ఎంతో మంది ఉన్నారు. టీమిండియా బ్రాండ్ క్రికెట్ వల్ల పర్యాటక జట్లకే ఎల్లప్పుడూ ఇబ్బంది. మాకు ఇక్కడ కఠిన సవాలు ఎదురుకాబోతోంది. అయితే, అత్యుత్తమ ఆట తీరుతో దానిని మేము అధిగమిస్తాం. ఉత్తమ తుదిజట్టుతో బరిలోకి దిగి అనుకున్న ఫలితాలు రాబడతాము. వైఫల్యాలు దాటుకుని.. గొప్పగా ముందుకు సాగేందుకు సిద్ధంగా ఉన్నాము" అని గ్యారీ స్టెడ్ పేర్కొన్నాడు. కాగా టీమిండియా ఇటీవల బంగ్లాదేశ్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసి జోరు మీద ఉండగా.. న్యూజిలాండ్ మాత్రం శ్రీలంక చేతిలో 2-0తో వైట్‌వాష్‌కు గురైంది. ఇదిలా ఉంటే.. భారత సీనియర్ పేసర్ మహ్మద్ షమీ ఇంకా అందుబాటులోకి రాలేదు. వన్డే వరల్డ్‌కప్-2023 తర్వాత గాయం కారణంగా జట్టుకు దూరమైన షమీ కివీస్ సిరీస్‌కూ దూరంగానే ఉండనున్నాడు.










Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written